# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


హృద్యంగా ఎట్ హోం!

5

రజనీకి చంద్రబాబు అభినందనలు

5

# 'స్త్రీశక్తి'తో ఆర్థిక చేయూత




- అన్నగా ఆడబిడ్డలకు ఇస్తున్న వరమిది
- చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకూ ఫ్రీ సర్వీస్
- రాష్ట్రంలో 2.62 కోట్ల మహిళలకు లబ్ధి
- ఏటా ప్రభుత్వం పెడుతున్న ఖర్చు రూ.1,942 కోట్లు
- ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు డ్రైవర్లుగా అవకాశం
- ఆటో డ్రైవర్లకూ న్యాయం చేస్తాం
- రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్థులతో అప్రమత్తం
- 'స్త్రీశక్తి' ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు
- ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్‌కు ఆర్టీసీలో
- సీఎం వెంట డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

2

*రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'స్త్రీశక్తి' పథకంతో మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుంది. స్వాతంత్ర్య దినోత్సవాన 'స్త్రీశక్తి'కి శ్రీకారంచుట్టి మహిళలకు మేలు చేస్తున్నానన్న సంతృప్తి కలుగుతోంది. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు.. వారి గౌరవాన్ని ఇనుమడింప చేసే సంకల్పంతో ఎన్డీయే ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ఒకప్పుడు ఆడబిడ్డకు బస్సులో సీట్లు కేటాయించాను. ఇప్పుడు -ఆడబిడ్డ ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నా. ఉచిత బస్సు ప్రయాణం ఆడబిడ్డలకు అన్నగా నేనిస్తోన్న వరం. రాష్ట్రంలోని 2.62 కోట్లమంది మహిళలకు ఈ పథకం లబ్ధినిస్తోంది. పథకం అమలుకు నెలకు రూ.162 కోట్లు, ఏడాదికిరూ.1,942 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతీ తల్లీ అత్తింటిలోని కూతుర్ని ఉచిత బస్సులో వెళ్లి చూసి రావొచ్చు. ప్రతీ కోడలూ, అత్తతో కలిసి మార్కెట్‌కు వెళ్లి రావొచ్చు. ప్రతి మహిళా, ప్రతి యువతీ ఉద్యోగానికి, విధులకు ఛార్జీ లేకుండా వెళ్లవచ్చు. వృద్ధులు హాయిగా దేవాలయాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లొచ్చు. చిరు వ్యాపారులు ఉత్పత్తులకు డిమాండ్ ఉన్న ప్రాంతానికి వెళ్లి అమ్ముకోవచ్చు. నరేగా పనులకు, కూలీ పనులకు వెళ్లే మహిళలు ఉపాధి కోసం ఉచిత ప్రయాణం చేసి డబ్బు ఆదా చేయొచ్చు. ఇది ఆరంభం మాత్రమే. 'స్త్రీశక్తి'ని మరింత ముందుకు తీసుకెళ్దాం.*

– సీఎం చంద్రబాబు నాయుడు



# అభివృద్ధిలో ఏపీది ఆల్‌టైం రికార్డు

- ప్రకటించిన సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం
- మెగా డీఎస్సీ నియామకాలు నెలాఖరుకు పూర్తి చేస్తాం
- కూటమి హయాంలోనే రేషన్ అక్రమాలకు చెక్
- బనకచర్లతో ఎవరి నీటి ప్రయోజనాలకూ నష్టముండదు
- భూమే జలాశయం; హంద్రీ-నీవాపై దృష్టిపెట్టాం
- గ్రోత్ ఇంజన్లుగా పట్టణాలు; నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్
- ప్రజారోగ్యానికి సంజీవని తెచ్చాం..
- పారిశ్రామిక ప్రగతి, పర్యాటక శోభ మన లక్ష్యాలు
- సహజ వనరుల పరిరక్షణ; శాంతిభద్రతలపై రాజీలేదు
- టెక్నాలజీనే గేమ్ చేంజర్, పేదరికంపై పోరుకు పీ-4
- తెలుగు జాతి నెంబర్ వన్ కావాలన్నదే అంతిమ లక్ష్యం
- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన సీఎం చంద్రబాబు ప్రసంగం

3

*2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకంనుంచి సుపరిపాలన వైపు అడుగువేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తినిచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసంనుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా ప్రకటిస్తున్నా. కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు. అభివృద్ధికి అడ్డు లేదు. సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డు. ఇదే ఆల్‌టైమ్ రికార్డు అని పునరుద్ఘాటిస్తున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి వేల కోట్లు ఖర్చు చేస్తోన్న ప్రభుత్వం.*

– సీఎం చంద్రబాబు నాయుడు

## డెడ్ ఎకానమీ కాదు..

# భారత్.. గుడ్ ఎకానమీ!




- దేశ ప్రగతిని సగర్వంగా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- పేదల సంక్షేమాన్ని వివరిస్తూ సాగిన పంద్రాగస్టు ప్రసంగం
- సూపర్ సిక్స్... సూపర్ హిట్ అంటూ ప్రకటన
- మేనిఫెస్టో హామీలు, ఐదు సంతకాల అమలు తీరుపై ఆనందం
- విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణమంటూ పునరుద్ఘాటన
- బనకచర్లను ప్రస్తావిస్తూ... ఎగువ రాష్ట్రానికి ప్రశ్నాస్త్రాలు
- రాజకీయ ముసుగులో నేరాలంటూ వైసీపీకి చురకలు
- కేంద్ర సాయంతో కీలక ప్రాజెక్టులు వస్తున్నాయన్న సీఎం
- అభివృద్ధి -సంక్షేమ ప్రగతిని ప్రతిబింబించిన సీఎం ప్రసంగం

5

## మార్పు మనసుంచే మొదలు కావాలి



- గాంధీ మనకిచ్చిన శక్తివంతమైన ఆయుధం అహింస
- మన దేశ పవర్‌ఫుల్ మిస్సైల్ ప్రధాని మోదీ
- 5ఏళ్ల చీకటిపాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి
- డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి దిశగా అడుగులు
- ఏడాదిలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

11

## స్త్రీశక్తితో మహిళలకు ఆర్థిక భరోసా



- ఇంట్లో మహిళలను గౌరవించని వారు మాపై విమర్శలా?
- మహిళలను అవమానించే సినిమాలకు బ్రేక్ వేయాలి
- 2019లో ఒక రాక్షసుడు మద్య నిషేధం విధిస్తానని తాళిబొట్లు తెంచాడు
- చట్టాలు మాత్రమే సరిపోవు.. నైతిక విలువలతోనే మహిళలకు భద్రత
- స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్

9

# 'స్త్రీశక్తి'తో ఆర్థిక చేయూత

- అన్నగా ఆడబిడ్డలకు ఇస్తున్న వరమిది
- చిత్తూరునుంచి శ్రీకాకుళం వరకూ ఫ్రీ సర్వీస్
- రాష్ట్రంలో 2.62 కోట్ల మహిళలకు లబ్ధి
- ఏటా ప్రభుత్వం పెడుతున్న ఖర్చు రూ.1,942 కోట్లు
- ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు డ్రైవర్లుగా అవకాశం
- ఆటో డ్రైవర్లకూ న్యాయం చేస్తాం
- రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్థులతో అప్రమత్తం
- 'స్త్రీశక్తి' ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు
- ఉండవల్లినుంచి విజయవాడ బస్టాండ్‌కు ఆర్టీసీలో
- సీఎంవెంట డిప్యూటీ సీఎం, ఐటీ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తోన్న 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం దినోత్సవాన 'స్త్రీశక్తి'కి శ్రీకారం చుడుతున్నామని, మహిళలకు మేలు చేస్తున్నామన్న సంతృప్తి కలుగుతోందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలంతా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు వారి గౌరవం ఇనుమడింప చేయాలనే ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. సూపర్ 6 హామీల్లో ప్రతిష్టాత్మక స్త్రీ శక్తి పథకాన్ని ఉండవల్లినుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బస్సులో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టికెట్‌ను అందించారు. ఉండవల్లి నుంచి మహిళలతో కలిసి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకూ ప్రయాణించారు. దారి పొడవునా వివిధ బస్ స్టాప్‌లలో ప్రజలు, ప్రత్యేకించి మహిళలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. బస్సులోవున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లతో కరచాలనం చేసేందుకు బస్సు వెంబడి పరుగులు తీశారు. బస్సులో ప్రయాణిస్తున్నంత సేపూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ మహిళలతో మాట్లాడారు. వాళ్ల స్థితిగతులతో పాటు.. ఉచిత బస్ ప్రయాణం వల్ల ఎంతవరకు మేలు కలుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ బస్టాండ్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

### ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

'ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది. ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం. ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కొన్ని సీట్లు రిజర్వ్ చేసే విధానం పెట్టాం. ఇప్పుడు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నా. ఇకపై ప్రతి ఆడబిడ్డా ఉచిత బస్సు ప్రయాణం చేయొచ్చు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లొచ్చు. మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించాను. దారి పొడవునా పలువురు మహిళలతో మాట్లాడాను. వారి మాటలు విన్న తర్వాత ఆడబిడ్డలకు మంచి చేశామన్న తృప్తి కలిగింది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అన్నగా ఇస్తున్న వరం

'ఉచిత బస్సు ప్రయాణం ఆడబిడ్డలకు అన్నగా నేనిస్తున్న వరం. రాష్ట్రంలోని 2.62 కోట్లమంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం అమలుకు నెలకు రూ.162 కోట్లు, ఏడాదికిరూ.1,942 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఏ బస్సు ఎక్కినా ఎంతదూరం వెళ్లినా ఒక్క రూపాయి కూడా చెల్లించక్కర్లేదు. రాష్ట్రంలో ఏపీఎస్ ఆర్టీసీ ప్రస్తుతం 11,449 బస్సులు నిర్వహిస్తుండగా అందులో మహిళలు 8,458 బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు వీలు కల్పించాం. స్త్రీ శక్తి పథకం ద్వారా 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చు. ప్రతీ తల్లీ అత్తింటిలోని తన కూతుర్ని ఉచిత బస్సులో వెళ్లి చూసి రావొచ్చు. ప్రతీ కోడలూ, అత్తతో కలిసి ఉచిత బస్సులో మార్కెట్‌కు వెళ్లి రావొచ్చు. ప్రతి మహిళా, ప్రతి యువతీ ఉద్యోగానికి, విధులకు ఛార్జీ లేకుండా వెళ్లవచ్చు. వృద్ధులు హాయిగా దేవాలయాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లవచ్చు. చిరు వ్యాపారులు వారి ఉత్పత్తులకు డిమాండ్ ఉన్న ప్రాంతానికి వెళ్లి మంచి ధరకు అమ్ముకోవచ్చు. నరేగా పనులకు, కూలీ పనులకు వెళ్లే మహిళలు తమ ఉపాధి కోసం ఉచిత ప్రయాణం చేసి డబ్బు ఆదా చేయొచ్చు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మహిళలకు ఆర్థిక భరోసా..

'ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది.



ఉపాధి కోసం ఒక ఊరు నుంచి ఇంకో ఊరుకు వెళ్లి వ్యాపారం చేసుకునే మహిళలకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుంది. ఆస్పత్రులు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ కోసం పట్టణాలకు వెళ్లే వారికి పథకం నిజమైన ఆర్థిక శక్తిగా ఉంటుంది. బస్సులో ప్రయాణించే మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నారు, టిక్కెట్ ధర ఎంత? రాయితీ ఎంత ఇస్తున్నామనే వివరాలతో టిక్కెట్ ఇస్తారు. టిక్కెట్ ధర ఎంత ఉన్నా 100 శాతం రాయితీ కల్పిస్తున్నాం. ఈ-పోస్ మిషన్ ద్వారా మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' వస్తుంది. మీ ప్రయాణ వివరాలు తెలిపేందుకు మాత్రమే ఈ-టిక్కెట్ ఇస్తున్నాం. బస్సులో ఎలాంటి ఛార్జీ వసూలు చేయరు' అని సీఎం స్పష్టం చేశారు.

### డోర్ పికప్ సర్వీసులు పెంపు

'ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. ఆర్టీసీ సామర్థ్యాన్ని పెంచుతున్నాం. రాష్ట్రంలోని 129 డిపోలు, 423 బస్‌స్టేషన్లు, 4 జోనల్ వర్క్‌షాపులు... ఇలా మొత్తం వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. ఇకపై బస్ స్టార్ట్ అయిన తర్వాత నుంచి గమ్యం చేరేవరకు బ్రేక్‌డౌన్‌లు తలెత్తవు. స్త్రీశక్తి అమలుపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి తగ్గట్టు పథకాన్ని మెరుగుపరుస్తాం. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నాం. పీఎం-ఈ బస్ సేవా పథకం కింద 11 ప్రధాన నగరాల్లో త్వరలో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు తెస్తున్నాం. పార్సిల్ సర్వీస్ ద్వారా అధిక ఆదాయం తెస్తున్నాం. డోర్ డెలివరీ, డోర్ పికప్ సర్వీసులు పెంచుతాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఒత్తిడి ఉన్నా... అతిథుల్లా చూడండి

'మహిళా భద్రత దృష్ట్యా ప్రతీ బస్సులో జీపీఎస్ అమర్చాం. బస్సు ఏ రూట్లో ఎటు వెళ్తుంది అనేది రియల్ టైమ్ ట్రాక్ చేస్తాం. ఇకపై ఏ బస్సు కొన్నా ఎలక్ట్రికల్ బస్సులే, ఏసీ బస్సులే కొంటాం. ఆర్టీసీకి ఆదాయ మార్గాలు కూడా అన్వేషిస్తున్నాం. అలాగే ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుని వారికి న్యాయం చేస్తాం. ఈ సందర్భంగా ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లను, కండక్టర్లను ఉద్యోగులను, అధికారులను నేను ఒకటే కోరుతున్నాను. కొత్త పథకాల అమలు సమయంలో ఉద్యోగులపైనా కొంత ఒత్తిడి ఉంటుంది. ఎంత పని ఒత్తిడి ఉన్నా మహిళలను అతిథుల్లా చూడాలి' అని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

### ఇక్కడున్నది 1995నాటి సీబీఎన్

'నేను ఏ పని తలపెట్టినా యజ్ఞంలా చేస్తున్నాను. కానీ కొందరు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడితే రాజకీయ లబ్ధి కోసం విషం చిమ్ముతున్నారు. అమరావతిని స్మశానం, ఎడారి అన్నారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం మీ అందరి ప్రభుత్వం. మీకు అండగా ఉండే ప్రభుత్వం. ఇటీవల పులివెందులలో జడ్పీటీసీ ఎన్నిక జరిగింది. 30 ఏళ్ల తర్వాత ఓటేశాను, అందరికీ దండాలు అని బ్యాలెట్‌లో ఓ వ్యక్తి రాశాడు. అంటే వారు 30 ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకోలేదు. మా వివేకా సార్‌కు న్యాయం చేయండని మరో వ్యక్తి కోరుతూ బ్యాలెట్‌లో స్లిప్ రాసి వేశారు. కొందరు కరుడు కట్టిన నేరస్థులు రాజకీయ ముసుగులో వచ్చి సమాజాన్ని అతలాకుతలం చేయాలనుకుంటున్నారు. వాటి ఆటలు సాగనివ్వను. ఇక్కడున్నది 2025 సీఎం కాదు... 1995నాటి సీఎం' చంద్రబాబు హెచ్చరించారు.

### మహిళాభ్యున్నతికి తొలి ప్రాధాన్యత

ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. ఆడబిడ్డలు చదువుకోవాలని తిరుపతిలో మహిళా విశ్వ విద్యాలయం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నేను రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, కళాశాలల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాను. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం డ్వాక్రా తెచ్చాను. ఆర్టీసీ కండక్టర్లుగా మహిళలను పెట్టాం. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా మహిళలను పెడతాం. నేనెప్పుడూ మహిళా సాధికారతను కోరుకుంటాను. 4వసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తున్నాం. ఎంఎస్ఎంఈలతో మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తున్నాం. రాబోయే రోజుల్లో డ్వాక్రా, మెప్మా సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తాం. ఎన్డీఏ అధికారంలోకి రాగానే ఈగల్ వ్యవస్థ తెచ్చి గంజాయి, డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేశాం. ఇంట్లో మహిళలను అవమానిస్తే ఎంత బాధగా ఉంటుందో నాకూ, మిత్రుడు పవన్ కల్యాణ్‌కూ తెలుసు. మహిళలను ఎవరైనా అవమానకరంగా మాట్లాడితే వదిలిపెట్టం' అని హెచ్చరించారు.

### నెలాఖరుకు డీఎస్సీ పోస్టులు భర్తీ

'64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33,000 కోట్లు ఖర్చు పెడుతున్నాం. గత పాలకులకు రూ.2,000 పింఛనును రూ.3000 చేయడానికి ఐదేళ్లు పట్టింది. తల్లికి వందనం పథకంతో రూ.10 వేల కోట్లతో ఒక్కో విద్యార్థికి రూ.15,000 చొప్పున 67 లక్షలమంది విద్యార్థులకు ఇచ్చాం. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతీ రైతుకు మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. 47 లక్షలమంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. కట్టెల పొయ్యి దగ్గర నా తల్లి పడిన కష్టం మరే ఆడబిడ్డ పడకూడదని దీపం పథకం తెచ్చాను. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఈ ఆగస్టు నెలాఖరుకు 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు ప్రజలను వేధించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. 204 అన్నా క్యాంటిన్ల ద్వారా 5.16 కోట్ల మందికి రూ.5లకే కడుపు నింపా'మని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# అభివృద్ధిలో ఏపీది ఆల్‌టైం రికార్డు

- ప్రకటించిన సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం
- మెగా డీఎస్సీ నియామకాలు నెలాఖరుకు పూర్తి చేస్తాం
- కూటమి హయాంలోనే రేషన్ అక్రమాలకు చెక్
- బనకచర్లతో ఎవరి నీటి ప్రయోజనాలకూ నష్టముండదు
- భూమే జలాశయం; హంద్రీ-నీవాపై దృష్టిపెట్టాం
- గ్రోత్ ఇంజిన్లుగా పట్టణాలు; నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్
- ప్రజారోగ్యానికి సంజీవని తెచ్చాం..
- పారిశ్రామిక ప్రగతి, పర్యాటక శోభ మన లక్ష్యాలు
- సహజ వనరుల పరిరక్షణ; శాంతిభద్రతలపై రాజీలేదు
- టెక్నాలజీనే గేమ్ చేంజర్, పేదరికంపై పోరుకు పీ-4
- తెలుగు జాతి నెంబర్ వన్ కావాలన్నదే అంతిమ లక్ష్యం
- భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ
- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన సీఎం చంద్రబాబు ప్రసంగం



విజయవాడ (చైతన్య రథం): ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. నేడు 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న శుభసందర్భంగా భారతీయులకు, ప్రపంచంలోని తెలుగువారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. ఈ సమయంలో జాతిపిత మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులను స్మరించుకుందాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రకు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని గుర్తు చేసుకున్నారు. తనకున్న అనుభవం, ప్రజా సహకారంతో దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలుపుకున్నామన్నారు. "2019లో వచ్చిన ప్రభుత్వం ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసానికి గురి చేసింది. గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం జరిగింది. ఆ ఐదేళ్లూ ఎక్కడా అభివృద్ధి జరగలేదు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు ఇంకా వెలుగు చూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయి.

2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకంనుంచి సుపరిపాలన వైపు అడుగువేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తినిచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసంనుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా. కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా.. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం' అని చంద్రబాబు ప్రకటించారు.

### సూపర్ సిక్స్ సూపర్ హిట్:

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, పేద వర్గాలను అభివృద్ధి చేసేందుకు వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలో అమలుకాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోంది. ప్రధాన ఎన్నికల హామీలుగావుఎన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. ప్రతీ వర్గానికి, ప్రతీ ప్రాంతానికి, ప్రతీ కుటుంబానికి, ప్రతీ పౌరునికి సాయంగా నిలబడుతూ సంక్షేమ పాలనకే కొత్త నిర్వచనమిచ్చాం. ప్రభుత్వ ఏర్పడిన తొలి రోజునే 5 సంతకాలతో ప్రధాన హామీల అమలుకు శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

### మెగా డీఎస్సీ నియామకాలను నెలాఖరుకు పూర్తి చేస్తాం

'పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త నిర్వచనమిచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం తీసుకొచ్చాం. రూ.10 వేలకోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షలమంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు "స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం కల్పించాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం.

ప్రజలకు నాడు కునుకులేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీన్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్లూమ్సుకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చా'మని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### రేషన్ అక్రమాలకు చెక్:

చౌక దుకాణాల ద్వారా ఎప్పుడు కావాలన్నా రేషన్ సరుకుల్ని తీసుకునే వీలు కల్పించాం. ఎండియు వాహనాల రద్దుతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశాం. 18 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు 26నుంచే రేషన్ ఇంటి వద్ద అందిస్తున్నాం. ఇక వ్యవసాయంలో సాగు ఖర్చు తగ్గాలి. రైతుల ఆదాయం పెరగానే సంకల్పంతో పనిచేస్తున్నాం. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా, డిమాండ్ ఉన్న పంటల సాగు జరగాలి. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి... ప్రకృతి సాగు దిశగా రైతులు అడుగెయ్యాలి. ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం కాపాడుకుందాం. ప్రపంచ మార్కెట్లకు ఆర్గానిక్ పంటలను ఎగుమతి చేసి ఆర్థికంగా బలపడదాం. ఆర్థికంగా కష్టాలున్నా రైతును బలోపేతం చేసేందుకు 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' ప్రారంభించాం. ధాన్యం కొనుగోలు చేసి రూ.13,584 కోట్లు రైతులకు 24 గంటల్లోనే చెల్లించాం. గత ప్రభుత్వం నిలిపేసిన డ్రిప్ సబ్సిడీలు, యాంత్రీకరణ సబ్సిడీలు తిరిగి ప్రారంభించాం. సాగులో సాంకేతికతను తీసుకువచ్చాం. ఖర్చు తగ్గేలా డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ సేవలను వ్యవసాయానికి వినియోగిస్తున్నాం. అవేర్ ద్వారా వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేస్తున్నాం. అంతర్జాతీయ పరిణామాల కారణంగా వాణిజ్య పంటలైన కోకో, మిర్చి, పొగాకు, మామిడి రైతులు ఇబ్బంది పడితే వారిని సకాలంలో ఆదుకున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేసేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. వాణిజ్య పంటలతో వ్యవసాయాన్ని లాభసాటి చేస్తాం. ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు యూనిట్ విద్యుత్తును రూ.1.5లకు అందిస్తాం. అమెరికా సుంకాలతో నష్టపోతున్న ఆక్వా రైతులను ఆదుకోవడానికి కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు

'అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమాంలకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. పంటలు పుష్కలంగా పండాలంటే సాగునీరుకు లోటుండకూడదు. రాష్ట్రంలోని అన్ని నదులూ అనుసంధానిస్తే కరువు అన్న మాటే ఉండదు. సాగు,తాగు, పరిశ్రమలకు అవసరమైన నీరందిస్తే ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తుంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి బలైన సాగునీటి రంగాన్ని మళ్లీ గాడిన పెట్టాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవునుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాం. వచ్చే ఏడాది జులైనాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు వివరించారు.

### హంద్రీ-నీవా సుజల స్రవంతి:

రాయలసీమ 4 ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ముఖ్యమైన హంద్రీనీవా సుజల స్రవంతిపై గత ప్రభుత్వం డ్రామాలు ఆడింది. కాలువలకు నీటి విడుదల పేరుతో గేట్ల సెట్టింగ్ వేసి నాటి ప్రభుత్వం రైతులను మోసం చేసింది. నవ్వులపాలైంది. మేం అధికారంలోకి రాగానే హంద్రీనీవాపై దృష్టిపెట్టాం. గత నెలలో ప్రధాన కాలువ వెడల్పు పనులను 100 రోజుల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించాం. 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశాం. ఈ నెల్లోనే చిత్తూరు జిల్లా చివరి ఆయకట్టుకు నీళ్లు ఇస్తాం. ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూలైకల్లా సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. వంశధార ప్రాజెక్టు పనులు వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసి 40,000 ఎకరాలకు నీరివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌కు అనుమతులు సాధించి నిర్మాణం చేపడతాం. పోలవరం ఎడమ కాలువను వీలైనంత వేగంగా పూర్తిచేసి విశాఖ నగరానికి తాగునీరు-పారిశ్రామిక అవసరాలు తీరుస్తాం. ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

### భూమే జలాశయం:

'సమగ్ర నీటి నిర్వహణతో వాటర్ సెక్యూరిటీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలోని రిజర్వాయర్లు 79 శాతం నీటి నిల్వలతో జలకళను సంతరించుకున్నాయి. 785 టీఎంసీ నీరు వివిధ రిజర్వాయర్లలో అందుబాటులో ఉంది. భూగర్భజలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. భూమిని జలాశయంగా మార్చే ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. వర్షాకాలం తర్వాత 3 మీటర్లు, ముందు -8 మీటర్ల కంటే తగ్గకుండా భూగర్భ జలాలు ఉండేలా నీటి నిర్వహణ చేపడతున్నాం. సాగునీటి సంఘాలు నీటి నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. 6,047 నీటి సంఘాలు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలను నీటి నిర్వహణలో భాగస్వాముల్ని చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### వంద గజాల్లోపు స్థలాల్లో ఎలాంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటి నిర్మాణాలు

వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే కష్టనష్టాలు భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలెందుకు? 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసింది. నిధుల విడుదలతో సకాలంలో పనులకు కేంద్రం సహకరించింది. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ బీటీ రోడ్లు నిర్మించాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో వైద్య శాఖను తీర్చిదిద్దాం. సీఎం సహాయనిధి నుంచి ఇప్పటి వరకూ రూ.552 కోట్లు అందించాం.

తరువాయి 4లో

# అభివృద్ధిలో ఏపీది ఆల్‌టైం రికార్డు

3వ పేజీ తరువాయి..

భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. వంద గజాల్లోపు స్థలాల్లో ఎలాంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటి నిర్మాణాలకు అవకాశం కల్పించామన్నారు.

**గ్రామ స్వరాజ్యం**

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న జాతిపిత మహాత్మాగాంధీ మాటలు మాకెప్పుడూ ఆచరణీయం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అత్యధికంగా రూ.5,211 కోట్లు ఖర్చు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించాం. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. గ్రామీణ పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పైలెట్ ప్రాజెక్ట్ కింద 500 'మేజిక్ డ్రైన్స్' నిర్మాణాన్ని చేపడుతున్నాం

**నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్:**

సంపద సృష్టి జరగాలంటే నాలెడ్జ్ ఎకానమీ ప్రధానం. అందుకే విద్య, నైపుణ్యాలకు ప్రాధాన్యమిస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతను, విద్యార్థులను సిద్ధం చేస్తున్నాం. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను దేశమంతా అనుసరించేలా రాష్ట్ర విద్యారంగాన్ని తీర్చిదిద్దుతున్నాం. ప్రభుత్వ పాఠశాల్లో మెరుగైన సౌకర్యాలు, అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు బోధన అందుతోంది. ప్రతీ శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. వన్ క్లాస్ వన్ టీచర్ విధానం తెచ్చాం. స్కూళ్ల విలీనం పేరుతో తెచ్చిన జీవో 117ను రద్దు చేశాం. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం పెడుతున్నాం. రూ.953 కోట్లు ఖర్చు చేసి విద్యార్థులకు 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' పథకం కింద యూనిఫాం కిట్ ఇస్తున్నాం. విద్యార్థుల పురోగతిపై చర్చించేందుకు 2 కోట్లమందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాం. ప్రతీ ఏటా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇంటర్ విద్యా విధానంలో మార్పు తీసుకువచ్చాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఐఐటీ, నీట్‌లాంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేశాం. స్కిల్ సెన్సెస్ ద్వారా యువత నైపుణ్యాలను అంచనా వేస్తున్నాం. వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు అనుసంధానిస్తాం. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు పాఠ్యాంశాలు మార్పులు చేస్తున్నాం. కరిక్యులమ్ అప్డేట్‌తోపాటు, స్కిల్ పెంచే కార్యక్రమాలు చేపట్టాం. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 74,834 మందికి ప్లేస్‌మెంట్లు కూడా వచ్చాయి. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నాం.

**ప్రజారోగ్యానికి సంజీవని:**

'ఆరోగ్యాంధ్రప్రదేశ్ అనేది మా విధానం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దాం. మేం ఆధునిక విధానాలను అనుసరిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ చేపడుతున్నాం. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద 3,257 వ్యాధులకు ఉచితంగా చికిత్స అందిస్తున్నాం. ప్రజారోగ్యంలో డిజిటల్ నెర్వ్ సెంటర్‌తో భవిష్యత్ తరం వైద్య సేవలకు శ్రీకారం చుట్టాం. టాటా సంస్థ భాగస్వామ్యంతో ఈ ఏడాది జూలై 3నుంచి కుప్పంలో డిజినెర్వ్ సెంటర్ పనిచేస్తోంది. వచ్చే 6 నెలల్లో చిత్తూరు జిల్లాలో, 2 ఏళ్లలోగా రాష్ట్రం అంతటా డిజినెర్వ్ సెంటర్ సేవల్ని విస్తరిస్తాం. 175 నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టాం. ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి రూ.233 కోట్లు ఖర్చు చేస్తున్నాం. మానవత్వంతో స్పందించి సీఎం సహాయ నిధినుంచి ఇప్పటివరకూ రూ.552 కోట్లు అందించాం. వైద్య రంగంలో సాంకేతికతను వినియోగించడంతో పాటు... వారసత్వ సంపదైన యోగాను, నేచురోపతిని ప్రజారోగ్యం కోసం ప్రోత్సహిస్తున్నాం. విశాఖ వేదికగా 3.19 లక్షల మందితో యోగా నిర్వహించి గిన్నీస్ రికార్డు సాధించాం. మరో 21 ప్రపంచ రికార్డులు సృష్టించాం. యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రధాని ప్రశంసించారు. త్వరలోనే యోగాధ్యాయన పరిషత్ ఏర్పాటు చేస్తున్నామని' సీఎం చంద్రబాబు ప్రకటించారు.

**గ్రోత్ ఇంజిన్లుగా పట్టణాలు:**

'రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్లుగా నగరాలు, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. జనాభా అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల్ని కల్పిస్తున్నాం. విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులను పట్టాలెక్కిస్తున్నాం. విశాఖలో 76 కి.మీ., విజయవాడలో 38 కి.మీ. మేర మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మిస్తాం. ప్రతి మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' నిర్వహిస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రజలపై రుద్దిన చెత్తపన్ను రద్దు చేసి, వారు వదిలి వెళ్లిన 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను కూడా తొలగించాం. వనరుల పునర్వి నియోగం కోసం సర్క్యులర్ ఎకానమీపై దృష్టిపెట్టాం. అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని అమరావతి పనులను ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రీస్టార్ట్ చేశాం. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేలా... భూములు ఇచ్చిన రైతుల ఆశలు నెరవేర్చేలా పనులు చేస్తున్నాం. నేడు శరవేగంగా రాజధాని పనులు జరుగుతున్నాయి.



రూ.50,522 కోట్లతో టెండర్లు పిలిచి 74 మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్ల పనులు చేస్తున్నాం. 2028కల్లా రాజధాని పనులు పూర్తవుతాయి. మోస్ట్ అడ్వాన్స్ అండ్ లివబుల్ సిటీగా చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

**లాజిస్టిక్స్ కారిడార్:**

పారిశ్రామిక అభివృద్ధికి ఆధారం లాజిస్టిక్స్. సింగపూర్‌వంటి దేశాలు కేవలం లాజిస్టిక్స్‌తో బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగాయి. మన రాష్ట్రంలో 1,053 కి.మీ. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లు, హైవేలు, రైల్వే లైన్లతో విస్తృతమైన లాజిస్టిక్ సదుపాయాలున్నాయి. త్వరలో 'లాజిస్టిక్స్ కార్పొరేషన్' తీసుకువస్తాం. లాజిస్టిక్ వ్యయాన్ని 10 శాతానికంటే తక్కువకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రతీ 50 కి.మీ ఒక పోర్టు, హార్బర్, కొత్తగా 6 ఎయిర్ పోర్టులు నిర్మిస్తున్నాం. 3,510 కిలోమీటర్ల మేర రూ.70 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. 2024-25లో 770 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తయ్యాయి. వచ్చే 3 ఏళ్లలో దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన హైవే ప్రాజెక్టులు పూర్తవుతాయి. రాజధానికి అవుటర్ రింగ్ రోడ్, హైదరాబాద్-అమరావతి, వైజాగ్-మూలపేట, హైదరాబాద్ -బెంగుళూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టులు ప్రతిపాదించాం. గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిన రహదారులను బాగుచేసేందుకు పాత్ హోల్ ఫ్రీ రోడ్స్ ఆపరేషన్ చేపట్టాం. దీనికి రూ.1,000 కోట్లు పైగా ఖర్చు చేశామని చంద్రబాబు వివరించారు.

**గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ:**

తలసరి విద్యుత్ వినియోగం అనేది ప్రగతి సూచిక. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికాం. 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి లక్ష్యంగా ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తెచ్చాం. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాం. 2030నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ చేసేలా డిక్లరేషన్ ప్రకటించాం. పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో దోహదం చేస్తుంది. మనమంతా పర్యావరణాన్ని కాపాడుకోవాలి. రాష్ట్రంలో అడవులు, హార్టికల్చర్ కలిపి పచ్చదనాన్ని 50శాతానికి పెంచేలా కార్యాచరణ చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు.

**పారిశ్రామిక ప్రగతి:**

ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయం. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో 20కి పైగా కొత్త పాలసీలు తెచ్చాం. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి మన ఆలోచనలకు కేంద్రం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మొబైల్స్, ఆటోమోటివ్స్, ఎలక్ట్రానిక్స్, సెటప్ బాక్స్‌ల్లో ఉపయోగించే సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ రాకతో విప్లవాత్మక మార్పు వస్తుంది. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' అనే లక్ష్యంతో ఎంఎస్ఎంఈలు నెలకొల్పేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. 175నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం చేసిన రూ.11,400 కోట్ల ఆర్థిక సాయంతో ప్లాంట్‌ను పరిరక్షించాం. విశాఖ రైల్వే జోన్ సాధించాం. కార్యాలయ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని సీఎం అన్నారు.

**రాష్ట్రానికి పర్యాటక శోభ:**

పర్యాటకం అంటే ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైభవం, ఆధ్యాత్మిక వారసత్వం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం. హెరిటేజ్, ఎకో, అడ్వెంచర్, వైల్డ్‌లైఫ్, బీచ్, టెంపుల్ టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేస్తూ పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందిస్తున్నాం. 8,163 కొత్త గదులు అందుబాటులోకి వచ్చేలా 85 ప్రముఖ హోటళ్లతో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు.

**ఆలయాల పవిత్రతకు ప్రాధాన్యం**

దేవాలయాలు సంస్కృతికి చిహ్నాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నాం. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచాం. ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నాం. వాట్సాప్ ద్వారా ఆలయాల్లో దర్శన సేవలు, వసతి బుకింగ్ చేసుకునేలా సులభతరం చేశాం. తిరుమలతో సహా అన్ని దేవాలయాల్లో ప్రసాదాలు, సేవల్లో నాణ్యతను పెంచాం. 23 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు చేస్తాం. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం.

**సహజ వనరుల పరిరక్షణ**

అధికారం అంటే ప్రజాసంపదకు రక్షణ. ప్రజారోగ్యానికి భరోసా. కానీ గత పాలకులు తమ అక్రమార్జన కోసం సహజవనరులను దోచుకున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టారు. ఇసుక దోపిడీతో నిర్మాణ రంగాన్ని కూల్చి, ఆ రంగంపై ఆధారపడిన లక్షల మందిని రోడ్డున పడేశారు. నాణ్యతలేని మద్యంతో ప్రజల ఇళ్లు, ఒళ్లు గుల్ల చేశారు. అధికారంలోకి రాగానే ఆర్థిక అవసరాలను పక్కన పెట్టి ఉచిత ఇసుక విధానం అమలు చేసి... భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మద్యం పాలసీ రూపొందించాం. ప్రభుత్వమే మద్యం వ్యాపారం చేసే విధానానికి స్వస్తి పలికాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నామని వివరించారు.

**శాంతిభద్రతలపై రాజీలేదు**

మేం ఎప్పుడు అధికారంలోవున్నా శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. లా అండ్ ఆర్డర్ ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. అభివృద్ధి జరుగుతుంది. అరాచక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. కొందరు రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతూ అలజడి సృష్టించాలని చేస్తున్న ప్రయత్నాలను సాగనివ్వం. శాంతి భద్రతలకంటే మా ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదు. పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛ నిచ్చాం. రౌడీలకు, స్మగ్లర్లకు రాష్ట్రంలో చోటు లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**టెక్నాలజీనే గేమ్ చేంజర్**

ప్రభుత్వాలు అంటే ప్రజల తక్షణ అవసరాలు తీర్చడమే కాదు... వారికి బంగారు భవిష్యత్‌ను అందించి అవకాశాలను కల్పించాలి. దీనికోసం ఏ ప్రభుత్వమైనా, ఏ నాయకుడైనా విజన్‌తో పనిచేయాలి. 1995లో ఐటీ గురించి మాట్లాడాం. ఐటీని ప్రోత్సహించి.. ఫలితాలను చూపించాం. నేడు 2025లో క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుతున్నాం. ఏఐని పాలనలో ఉపయోగిస్తున్నాం. డేటాలేక్, అవేర్ వినియోగంతో పౌరసేవల్లో సమూల మార్పులు తెస్తున్నాం. సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశంలో అమరావతి క్వాంటం వ్యాలీ అవుతుంది. 2026 జనవరినుంచి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ సేవలు మొదలవుతాయి. ఉత్తరాంధ్రకు ఐటీ-డేటా సెంటర్లు వస్తున్నాయి. రాయలసీమకు డిఫెన్స్, స్పేస్, ఏరోస్పేస్, డ్రోన్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెస్తున్నాం. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల కోసం కొత్తగా 6 పాలసీలు తీసుకువచ్చాం. నవ్యాంధ్రకు దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్‌వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నెలకొల్పుతున్నాం. హబ్ అండ్ స్పోక్ విధానంలో విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో హబ్‌లు వస్తున్నాయి. అమరావతిలో 'గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్' ఏర్పాటు చేస్తున్నాం. ప్రజాపాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్ర' ద్వారా పరిపాలనలో కొత్తదనాన్ని తీసుకువచ్చాం. 700 పౌర సేవలు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా

తరువాయి 5లో..

# డెడ్ ఎకానమీ కాదు..

# భారత్.. గుడ్ ఎకానమీ!




- దేశ ప్రగతిని సగర్వంగా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- పేదల సంక్షేమాన్ని వివరిస్తూ సాగిన పంద్రాగస్టు ప్రసంగం
- సూపర్ సిక్స్... సూపర్ హిట్ అంటూ ప్రకటన
- మేనిఫెస్టో హామీలు, ఐదు సంతకాల అమలు తీరుపై ఆనందం
- విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణమంటూ పునరుద్ఘాటన
- బనకచర్లను ప్రస్తావిస్తూ... ఎగువ రాష్ట్రానికి ప్రశ్నాస్త్రాలు
- రాజకీయ ముసుగులో నేరాలంటూ వైసీపీకి చురకలు
- కేంద్ర సాయంతో కీలక ప్రాజెక్టులు వస్తున్నాయన్న సీఎం
- సెమీకండక్టర్ మంజూరుపట్ల కేంద్రానికి శాల్యూట్
- అభివృద్ధి -సంక్షేమ ప్రగతిని ప్రతిబింబించిన సీఎం ప్రసంగం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పేదల కోసం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాంతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేశారు. సూపర్ సిక్స్ హామీలు మొదలుకుని.. వివిధ సంక్షేమ పథకాలను సీఎం తన పంద్రాగస్టు ప్రసంగంలో ఘనంగా ప్రస్తావించారు. సూపర్ సిక్స్... సూపర్ హిట్ అంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేదిక నుంచి చంద్రబాబు సగర్వంగా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అమలు చేసిన సామాజిక భద్రత ఫించన్లు మొదలుకుని శుక్రవారం ప్రారంభించిన స్త్రీశక్తి (ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం) వరకు ప్రతి అంశాన్నీ ఆసాంతం వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ వంటి పథకాల గురించి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీంతోపాటు.. తాను చేసిన తొలి సంతకాల అమలును ముఖ్యమంత్రి వివరించారు. అలాగే ఏపీ బ్రాండ్ గురించి.. పెట్టుబడుల సాధనకు ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలను సవివరంగా ప్రస్తావించారు. దీంతోపాటు రాష్ట్రంలోని వివిధ వర్గాలకు అందించిన సేవలను.. ఆయా రంగాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలముందు పెట్టారు.

**వైసీపీ తీరుపై చంద్రబాబు చురకలు**

శాంతి భద్రతలపై ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావించిన సందర్భంగా పరోక్షంగా వైసీపీకి చంద్రబాబు చురకలంటించారు. కొందరు రాజకీయ ముసుగులో నేరాలు చేస్తూ.. నేరస్తులను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను, వైఫల్యాలను వివిధ సందర్భాల్లో చంద్రబాబు ప్రస్తావించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు ప్రతి శాఖలో వెలుగు చూస్తున్నాయంటూ గత పాలకుల తీరు, ప్రభుత్వ అసమర్ధతను ఎండగట్టారు. గత ప్రభుత్వం నిలిపేసిన పథకాలను తాము పునరుద్ధరించామనే విషయాన్ని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఆడిన డ్రామాలను గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుంతలతో వదిలేసిన రోడ్లతీరును గుర్తుచేస్తూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆయా రోడ్లను తీర్చిదిద్దిన వైనాన్ని వివరించారు. కొత్త జిల్లాలను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిందని.. ఇప్పుడు వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం ప్రకటించారు. మద్యం, ఇసుకవంటి వాటిల్లో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తావించిన చంద్రబాబు, ఇక ఎస్సీలకు, మైక్రో, డ్రిప్ సబ్సిడీలను గత ప్రభుత్వం నిలిపేసిందని గుర్తు చేయడంతోపాటు.. గతంలో జరిగిన రెవెన్యూ అక్రమాలను సరిచేసి.. పేదల భూములకు రక్షణ కల్పించామని ప్రకటించుకున్నారు.

**బనకచర్లకు కట్టుబడే ఉన్నాం..**

ఇక ఇరిగేషన్ రంగంలో జరిగిన పరిణామాలను వివరిస్తూ.. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు గురించి కీలక ప్రస్తావన చేశారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను వినియోగించుకుంటే.. ఎగువ రాష్ట్రాలకు ఇబ్బంది ఉండదని చెప్పడం ద్వారా బనకచర్ల విషయంలో ప్రభుత్వ విధానాన్ని మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. వరద వచ్చినప్పుడు కిందకు వదిలేస్తున్న వాళ్లు.. అదే వరద నీటిని వాడుకుంటే అభ్యంతరం చెప్పడం సమంజసమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల విషయంలో చేస్తోన్న వాదనల నేపథ్యంలో ఏపీ వాదనను.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేదికగా మరోసారి స్పష్టం చేయడం ఆసక్తికర పరిణామంగా నిలిచింది. హంద్రీ- నీవా కాల్వల వెడల్పు పనులను రికార్డుస్థాయిలో పని చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూనే.. ఈ ఏడాది ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**ప్రధానికి అండగా ఉందాం..**

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని చంద్రబాబు పంద్రాగస్టు ప్రసంగంలో వెల్లడించారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సెమీకండక్టర్ల యూనిట్ గురించి, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధుల కేటాయింపువంటి అంశాలను చంద్రబాబు ప్రస్తావించారు. దీంతోపాటు ఇటీవల అమెరికా భారతదేశంపై విధించిన సుంకాల నేపథ్యంలో మన దేశ ఎకానమీ గురించి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. తద్వారా రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు ప్రధానికి అండగా ఉంటామని చంద్రబాబు సంకేతామిచ్చారు. అలాగే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన త్రివిధ దళాలకు సీఎం స్వాతంత్ర్య దినోత్సవ వేదికపైనుంచి సెల్యూట్ చేశారు. వివిధ శాఖల ప్రగతిని వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## అభివృద్ధిలో ఏపీది ఆల్‌టైం రికార్డు

4వ పేజీ తరువాయి..

అందిస్తున్నాం. 'సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు' అని నందమూరి తారక రామారావు గారు చెప్పిన మాటను గుర్తు చేస్తున్నాను. ఆ బాటలోనే మేం పయనిస్తున్నాం.

**పేదరికంపై పోరు-పీ4**

ఎన్టీఆర్ కల పేదరికంలేని సమాజం. అంతర్జాతీయంగా నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం అత్యంత పేదరికంలో ఉన్న వారిని ఆదుకునేందుకు తీసుకొచ్చిన కార్యక్రమం 'జీరో పావర్టీ - పీ4'. సూపర్ సిక్స్ పథకాలు, మ్యానిఫెస్టో హామీల అమలుతో ప్రజల జీవన ప్రమాణాలు మారుస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే పథకాలతోపాటు సంపన్నులను కూడా భాగస్వాములు చేయడం ద్వారా పేదరికాన్ని పోగొట్టాలనే ఆశయంతో పనిచేస్తున్నాం. ఇందుకోసం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ కార్యక్రమాన్ని చేపట్టాం. సమాజానికి తిరిగివ్వాలని భావించే వారంతా స్వచ్ఛందంగా మార్గదర్శకులు కావొచ్చు. ఉన్నతస్థానం-ఉన్నతస్థాయిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇచ్చి పైకి తీసుకురావడమే పీ4 కార్యక్రమ ఉద్దేశం. ఇప్పటికి 10.38 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించాం. 1.15 లక్షల మంది మార్గదర్శులు... సాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఈనెల 19నుంచి క్షేత్రస్థాయిలో అమలు చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.


**తెలుగు జాతి నెంబర్ 1 కావాలి**

ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్ 2047' విజన్ రూపొందించారు. మనం 'స్వర్ణాంధ్ర-2047 విజన్' డాక్యుమెంట్ రూపొందించాం. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో విజన్ తెచ్చాం. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో మన తెలుగు ప్రజలు విజయాలు సాధిస్తున్నారు. ప్రతీచోటా తమదైన ముద్ర వేస్తున్నారు. 2047నాటికి భారతదేశం ప్రపంచ ఆర్ధిక శక్తిగా నిలుస్తుంది. మన తెలుగుజాతి ప్రపంచంలోనే ముందువరుసలో ఉండాలన్నదే నా తపన, కోరిక, ఆశయం. తెలుగు జాతిని అన్ని రంగాల్లో నెంబర్ 1గా నిలిపేందుకు నిరంతరం కష్టపడతాను. తెలుగు జాతిని సమున్నతస్థానంలో నిలబెడతానని మాటిస్తున్నాను.

**మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ**

'పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్‌వంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతి పెద్ద ఆర్ధిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ" అని చంద్రబాబు తెలిపారు.

## హృద్యంగా ఎట్ హోం!



విజయవాడ (చైతన్య రథం): స్వాతంత్ర్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం విజయవాడలోని ఏపీ రాజభవన్‌లో ఎట్ హెూం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర సీనియర్ అధికారులు, 'పద్మ' పురస్కార గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## రజనీకి సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్య రథం): సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమారంగంలో 50 వసంతాల అద్భుతమైన ప్రయాణం పూర్తి చేసుకున్నందుకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'తన అద్భుతమైన కెరీర్‌లో ఆయన ఐకానిక్ నటనతో లక్షలాదిమందిని అలరించడమే కాదు. సామాజిక అవగాహన పెంచడానికి తన చిత్రాలను ఒక మాధ్యమంగా ఉపయోగించుకున్నారు. ఆయన రచనలు సామాజిక సమస్యలపై ప్రతిబింబించడానికి ప్రేరణనిచ్చాయి. లెక్కలేనన్ని జీవితాలను పరమార్థం, సదుద్దేశంతో తాకాయి. సూపర్‌స్టార్ రజనీకి నా శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.



*స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం ఉండవల్లి నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.*

చైతన్యరథం

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో కన్నుల పండువగా, ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించ చేసిన ప్రసంగం అభివృద్ధిని, పేదల సంక్షేమాన్ని వివరిస్తూ సాగింది. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన త్రివిధ దళాలకు సీఎం స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై నుంచి సెల్యూట్ చేశారు. పనితీరులో ప్రతిభ కనబర్చిన పోలీసులకు, అధికారులకు ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ప్రగతిని వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.





















## ఉత్తమ పోలీస్‌కు

# పతకాలు, ప్రశంసాపత్రాలు















విజయవాడ (చైతన్య రథం): విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో శుక్రవారం ఘనంగా జరిగిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవలందించిన పోలీసు ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు పతకాలు అందజేశారు. పరేడ్ ఆర్మ్డ్ విభాగంలో ఏపీఎస్పీ 16వ బెటాలియన్ విశాఖకు మొదటిస్థానం లభించింది. రెండోస్థానంలో ఏపీఎస్పీ కర్నూల్ సెకండ్ బెటాలియన్ నిలిచింది. తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగానికి ప్రోత్సాహక బహుమతిని ప్రదానం చేశారు. అన్ ఆర్మ్డ్ విభాగంలో ఏపీ సాంఘిక సంక్షేమ విద్యార్థులు మొదటిస్థానం దక్కించుకుని అవార్డులు పొందారు. రెండోస్థానంలో ఎన్సీసీ బాలురకు అవార్డులు దక్కాయి. శకటాల ప్రదర్శనలో పట్టు పరిశ్రమ విభాగానికి మొదటి స్థానం లభించింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటానికి రెండోస్థానం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల శకటానికి మూడో స్థానం లభించింది. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలలకు సీఎం చంద్రబాబు అవార్డులు ప్రదానం చేశారు. అలాగే,

**ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డులు అందుకున్న పోలీస్ అధికారులు.**

ప్రెసిడెంట్ పోలీస్ మెడల్స్‌ను అడిషినల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా, పీ అండ్ ఎల్ ఐజీపీ ఎం. రవిప్రకాష్, రాజమండ్రి ఎస్పీఎఫ్ డిఎస్పీ డిడి గంగరాజు అందుకున్నారు. అలాగే పోలీస్ మెడల్ ఫర్ మెమోరియస్ సర్వీసెస్ కింద రిటైర్డ్ కమాండెంట్ వెంకట్ ప్రేమ్‌జిత్ కాటనాని, 11వ బెటాలియన్ ఎపీఎస్పీ ఆర్ఎస్ఐ చెన్నయ్య ఆవుల, తిరుపతి ఏఆర్ ఏఎస్ఐ (రిటైర్డ్) ఆర్ రమణా రెడ్డి, ఒంగోలు పీటీసీ రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్లు అద్దంకి, కడప సీసీఎస్ ఏఎస్ఐ బి ప్రకాష్‌రావు, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ కరి మస్తాన్‌రావు, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వెంకట సత్య అనంత దుర్గా ప్రసాద్ రావ్ పుల్లబోతుల, నెల్లూరు ఆర్వీ అండ్ ఇవో సీఐ శ్రీహరిరావు అక్కిశెట్టి, డీఎస్పీ ఈద కోటిరెడ్డిలు అందుకున్నారు.

అసాధారణ పనితీరు కనబర్చిన అధికారులకు అందించే 'అసాధారణ ఆచరణాత్మక పథకం- 2023'ను సీఆర్పీఎఫ్ ఐజీపీ వినీత్ బ్రిజ్ లాల్, డిఎస్పీ ఉజ్జి శ్రీనివాసరావు, ఈగల్ ఆర్ఐ ధనుంజయ నాయుడు.టి, ఎస్ఐబీ ఏఆర్ ఎస్ఐ దాసరి గిరిధర్‌లు అందుకున్నారు.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకని అందించిన ముఖ్యమంత్రి శౌర్య పతకాలను ఎస్. గోవిందరావు, వై. రమేష్, టి. రాజేష్, కె. మహేష్, ఎన్. చంద్రశేఖర్, ఎం మోహన్‌కుమార్, ఎ వెంకటేష్, ఎన్ తులసీరాజ్, షేక్ ఖాజాలు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకని మొత్తం 25మంది పోలీసు అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసా పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అందచేశారు.

# ప్రతి శకటం.. ప్రగతి మకుటం

## స్వర్ణాంధ్ర -2047 సంకల్పాన్ని చాటిన వైనం - అభివృద్ధి, సంక్షేమానికి నిలువుటద్దమైన దృశ్యం




విజయవాడ (చైతన్య రథం): విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వివిధ శాఖల అలంకృత శకటాలు వన్నెతెచ్చాయి. స్వర్ణాంధ్ర -2047 సాకారం దిశగా వేస్తోన్న అడుగుల్లో భాగంగా అభివృద్ధి, సంక్షేమరంగాల్లో ప్రగతిని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన సాగింది. మొత్తం 21 శాఖలు, విభాగాలకు చెందిన శకటాలు అతిథులను అలరించాయి. నిరుపేదరహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక శాఖ పీ-4 శకటం సుసంపన్న, ఆరోగ్య, ఆంధ్ర దార్శనికతను ప్రతిబింబించింది. అదేవిధంగా వేడుకల్లో సీఆర్‌డీఏ, అమరావతి (కాలాతీత వారసత్వం నుంచి ప్రపంచస్థాయి భవిష్యత్తు వరకు), పరిశ్రమల శాఖ (స్వర్ణాంధ్ర 2047 -ప్రతి భాగస్వామ్యం పెట్టుబడులను పెంచేచోట), పౌరసరఫరాల శాఖ (దీపం-2), ఆర్‌టీజీఎస్ (రియల్‌టైమ్ ఇంటెలెజిన్స్ ద్వారా స్మార్ట్ గవర్నెన్స్, క్వాంటం వ్యాలీ, వాట్సాప్ గవర్నెన్స్), జల వనరుల శాఖ (హంద్రీనీవా సుజల స్రవంతి -పోలవరం), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పేదల సేవలో -అడవితల్లి బాట), స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ (ఎస్‌ఏఎస్‌ఏ -వృత్తాకార ఆర్థిక వ్యవస్థ -వ్యర్థ పదార్థాలు, చెత్తనుంచి రీ సైక్లింగ్, పునర్వినియోగం), అటవీ శాఖ (హరితాంధ్ర వన్యప్రాణుల సంరక్షణ, సుస్థిర అభివృద్ధి), రవాణా శాఖ (స్త్రీ శక్తి -మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), మౌలిక వసతులు, పెట్టుబడులు, మారిటైమ్ బోర్డు (ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్ హబ్ ఆఫ్ ఈస్ట్), ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ (యోగాంధ్ర -ఆరోగ్యాంధ్ర), విద్యా శాఖ (ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్), వ్యవసాయ శాఖ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ సహజ వ్యవసాయ నిర్వహణ), సెర్ప్ (25 వసంతాల వెలుగు ప్రస్థానం -పేదరికం నుంచి పారిశ్రామికవేత్తగా), మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ (మహిళల రక్షణ -భద్రత -సాధికారత ప్రభుత్వ ధ్యేయం), చేనేత మరియు జౌళి శాఖ (ఒక జిల్లా -ఒక ప్రొడక్ట్), పట్టుపరిశ్రమ శాఖ (మేరా రేషం మేరా అభియాన్ -ఆకునుంచి వస్త్రం వరకు -స్థిరమైన పట్టువైపు), పర్యాటక శాఖ (క్రాఫ్టింగ్ అనుభవం, జ్ఞాపకాలను సృష్టించడం), మెప్మా (డిజిటల్ ప్రేరణతో సమష్టిగా సాధికారత పొందిన ఒక కుటుంబం -ఒక వ్యవస్థాపకుడు), ఇంధన శాఖ (పునరుత్పాదక శక్తి -హైడ్రోజన్ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ శక్తి) శకటాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ ప్రదర్శనలో 'నా పట్టు -నా అభిమానం' నినాదంతో పట్టుశాఖ రూపొందించిన శకటం మొదటి బహుమతి సాధించింది. స్వర్ణాంధ్ర లక్ష్యమార్గంలో మహిళల సాధికారతను పెంపొందిస్తూ, పారిశ్రామిక రంగంలో యువతను ప్రోత్సహిస్తూ, గిరిజనుల జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తూ, పట్టు పరిశ్రమ గ్రామీణ ముఖచిత్రాన్ని మారుస్తోంది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటానికి రెండో బహుమతి లభించింది. 'తెలుగు వీరమహిళా జయహో..' నినాదంతో ఆడబిడ్డకు భద్రత కల్పిస్తూ, వారి జోలికి వస్తే శిక్ష తప్పదంటూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటాన్ని ప్రదర్శించింది. ఇక మెప్మా శకటానికి తృతయ బహుమతి లభించింది. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త నినాదంతో 30 వేలమంది పట్టణ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, వారు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధించేందుకు మెప్మా కృషిచేస్తోంది.















చైతన్యరథం

# స్త్రీశక్తితో మహిళలకు మరింత ఆర్థిక భరోసా

- ఇంట్లో మహిళలను గౌరవించని వారు మాపై విమర్శలా?
- మహిళలను అవమానించే సీన్లు ఉన్న సినిమాలకు బ్రేక్ వేయాలి
- 2019లో ఒక రాక్షసుడు మద్య నిషేధం విధిస్తానని తాళిబొట్లు తెంచాడు
- చట్టాలు మాత్రమే సరిపోవు... నైతిక విలువలతోనే మహిళా భద్రత
- స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవ సభలో మంత్రి నారా లోకేష్



విజయవాడ (చైతన్యరథం): మహిళా సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ పెద్దపీట వేస్తారు.. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టారు.. ఈ పథకం మహిళలకు మరింత శక్తిని ఇస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్త్రీశక్తి పథకం వల్ల విద్యార్థినులు, ఉద్యోగాలు చేసుకునే మహిళలపై భారం తగ్గుతుందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు రూ.1500 భారం తగ్గుతుంది. 2019లో అధికారంలోకి వచ్చిన ఒక రాక్షసుడు మద్యనిషేధం చేస్తానని చెప్పి, విషం కంటే ప్రమాదకర మద్యం అమ్మి మహిళల తాళిబొట్లు తెంచాడు. యువగళం పాదయాత్రలో మీ కష్టాలు చూశాకే సూపర్ -6 పథకాలు ప్రవేశపెట్టాలని కోరాను. గతంలో ఒక తల్లికి ఇద్దరు పిల్లలు ఉంటే ఒకరిని స్కూల్ కి పంపి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది గత ప్రభుత్వం విధానం. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చారు. 67 లక్షల 27 వేల మందికి రూ.10 వేల కోట్లు ఇచ్చారు. దీపం పథకం ద్వారా 2 కోట్ల సిలెండర్లు ఉచితంగా ఇచ్చారు. సొంత చెల్లెలు రాఖీ కట్టని అన్నలు కూడా మహిళా సంక్షేమం గురించి మాట్లాడతారు. సొంత తల్లి, చెల్లి నమ్మని వారు మాపై విమర్శలు చేస్తారు. వారికి నా సమాధానం ఒక్కటే. ముందు ఇంట్లో ఉన్న మహిళల్ని గౌరవించడం నేర్చుకోండి. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ప్రభుత్వం మారడం వలన 2019 నుండి 24 వరకూ రాష్ట్రం ఎంత నష్టపోయిందో మీరు చూసారు. ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనన్న నాయకత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు పడింది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలి అంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యమని మంత్రి లోకేష్ విశదీకరించారు.



### టీడీపీ ఆవిర్భావంతో మహిళలకు పెద్దపీట

భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళ. ఏ రంగం తీసుకున్నా మహిళలే నంబర్ 1. ఆవకాయ పట్టాలన్నా మీరే... అంతరిక్షంలోకి వెళ్ళాలన్నా మీరే. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండే మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. మహిళల కోసం తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది చంద్రబాబు నాయుడు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది, మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు ఇచ్చింది, మహిళా కండక్టర్లను నియమించింది, దీపం పథకం అమలు చేసింది చంద్రబాబే. ప్రతిభా భారతిని తొలి మహిళా స్పీకర్ చేసింది చంద్రబాబే. స్త్రీ శక్తి కి ఎదురులేదు. నేను మంత్రి అయిన తరువాత షైనింగ్ స్టార్స్ అని కార్యక్రమం నిర్వహించాను. టెన్త్, ఇంటర్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన వారిని సన్మానించాను. ర్యాంకులు వచ్చిన వారంతా అమ్మాయిలే, వారిని చూసి ఆశ్చర్యపోయాను. 80 శాతం ర్యాంకులు అమ్మాయిలకే వచ్చాయి. అబ్బాయిలు ఎక్కడ ఉన్నారు అని వెదుక్కునే పరిస్థితి వచ్చిందని మంత్రి లోకేష్ చమత్కరించారు.

### అవకాశాలు కల్పిస్తే అద్భుతంగా రాణింపు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను మంగళగిరి లో స్త్రీ శక్తి అని ఒక కార్యక్రమం ప్రారంభించాను. మహిళలకు కుట్టు మెషిన్, బ్యూటీషియన్ ట్రైనింగ్ ఇచ్చాం. 3623 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మెషీన్లు అందించాం. ట్రైనింగ్ ఇచ్చి వదిలేయలేదు, వారికి మార్కెట్ లింకేజ్ కూడా ఏర్పాటు చేసాం. జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్ ఇలా అనేక ఐటమ్స్ తయారు చేసి వారంతా సొంత కాళ్ళ పై నిలబడ్డారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారు. దానికి ఉదాహరణ మా ఇల్లే. కుటుంబం ఆర్థిక అవసరాల కోసం రాజకీయాలపై ఆధారపడకూడదు అని 1992లో చంద్రబాబు హెరిటేజ్ ప్రారంభించారు. రెండేళ్ల తర్వాత ఆయన ఫైనాన్స్, రెవిన్యూ మంత్రి అయ్యారు. అమ్మ కంపెనీ చూసుకోవాల్సి వచ్చింది. ఆయన రాజకీయాల్లో బిజీ అయిన తరువాత మా అమ్మ భువనేశ్వరికి వ్యాపార బాధ్యతలు అప్పగించారు. మొదట్లో మా అమ్మ ఆఫీస్‌కు వెళ్ళడానికి భయపడేవారు. కొన్ని సార్లు ఆఫీస్ వరకూ వెళ్లి బయటే కార్లో కూర్చున్న రోజులు కూడా ఉన్నాయి. కట్ చేస్తే.. ఇప్పుడామె హెరిటేజ్ కంపెనీని గొప్పస్థాయికి తీసుకెళ్లారు. ఈ రోజు రూ. 5వేల కోట్ల విలువైన కంపెనీ ఆమె నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ను విజయవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారు. ఆ ట్రస్ట్‌కు పవనన్న రూ.50లక్షల విరాళం ఇచ్చారు. నా భార్య బ్రాహ్మణి స్టాన్‌ఫర్డ్ లో చదివింది. నా క్రెడిట్ కార్డు బిల్లు కూడా ఈ రోజు ఆమే కడుతోంది. ఇల్లు మొత్తం చూసుకుంటోంది. బసవతారకం ఆసుపత్రి డైరెక్టర్‌గా నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

### మహిళలను అగౌరవంగా మాట్లాడొద్దు

స్త్రీ శక్తి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఒక ముఖ్యమైన విషయం చెప్పాలనుకుంటున్నాను. కొంత మంది మహిళల్ని కించపరుస్తూ మాట్లాడతారు. శాసనసభ సాక్షిగా మా తల్లిని అవమానిస్తే ఆమె కోలుకోవడానికి 3నెలలు పట్టింది. చేతికి గాజులు వేసుకున్నావా? అమ్మాయిలా ఏడవకు? అంటూ కొన్ని పదాలు మాట్లాడతారు.

అలాంటివి వాడితే నాకు బాధ కలుగుతుంది. అటువంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టాలి. అవన్నీ ఆగాలి. మార్పు ముందు మన ఇంటి నుండే మొదలు అవ్వాలి. అలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే ఇంకోసారి మాట్లాడొద్దని గట్టిగా చెప్పండి. మళ్లీ మాట్లాడితే అన్న లోకేష్ తోలుతీస్తాడని చెప్పండి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని ఒక కోరిక కోరుతున్నాను. సినిమాల్లోనూ, వెబ్ సిరీస్‌ల్లోనూ మహిళల్ని అవమానపరిచే డైలాగ్స్ బ్యాన్ చెయ్యాలని కోరుకుతున్నాను. ఒక వేళ అలాంటి డైలాగ్స్ ఉంటే తీసేసే వరకూ రిలీజ్ చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. మహిళల భద్రత గురించి అందరూ మాట్లాడతారు. చట్టాలతోనే భద్రత రాదు. ప్రవర్తనలో మార్పు రావాలి. విద్యార్థి దశ నుండి మహిళల్ని గౌరవించడం నేర్పాలి. మార్పు మన ఇంటినుంచే మొదలవ్వాలి. అందుకే ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన నైతిక విలువల పుస్తకాలు పిల్లలకు ఇస్తున్నాం. పాఠ్యపుస్తకాల్లో ఇంటిపనుల ఫోటోలు చెరో సగం ఉండేలా చూశాం. ఇటీవల జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో పిల్లలతో తల్లికి వందనం చేయించామని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దే రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.







# ‘స్త్రీ శక్తి’ ప్రారంభం

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్
- మంగళగిరి శాలువా కప్పి స్వాగతం పలికిన మంత్రి
- నేతలతో కలిసి బస్సులో ప్రయాణం
- అడుగడుగునా స్వాగతం పలికిన మహిళలు, కూటమి నేతలు



ఉండవల్లి (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందుగా మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి సమీపంలోని బస్టాండ్ వద్దకు చేరుకున్న సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్‌కు మంగళగిరి శాలువా కప్పి మంత్రి లోకేష్ ఘనస్వాగతం పలికారు. అనంతరం వీరందరితో కలిసి ఉచిత బస్సులో ప్రయాణించారు.

ఈ బస్సు.. దేవుడు మాన్యం, ఉండవల్లి సెంటర్, భరతమాత సర్కిల్, 16వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్, వారధి బ్రిడ్జ్, కనకదుర్గ వారధి, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, వినాయక టెంపుల్ కార్నర్, ఆంధ్ర కేసరి సర్కిల్, కంట్రోల్ రూమ్ సర్కిల్ మీదుగా విజయవాడ సీటీ టెర్మినల్ బస్టాండ్ వద్దకు చేరుకుంది. మహిళలతో కలిసి సిటీ టెర్మినల్ బస్టాండ్ వరకు మంత్రి ప్రయాణించారు. ఈ క్రమంలో బస్సు ప్రయాణించే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా నిల్చొని మహిళలు, కూటమి నేతలు అడుగడుగునా స్వాగతం పలికారు. అడుగడుగునా మంగళహారతులతో మంగళగిరి మహిళలు ఘనస్వాగతం పలికారు. కూటమి నేతలు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేశారు.













చైతన్యరథం

# మార్పు మననుంచే మొదలు కావాలి





- గాంధీ మనకిచ్చిన శక్తివంతమైన ఆయుధం అహింస
- మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ ప్రధాని మోదీ
- స్వాతంత్రోద్యమంలో గుంటూరు జిల్లాది చెరగని ముద్ర
- 5ఏళ్ల చీకటిపాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి
- డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి దిశగా అడుగులు
- ఏడాదిలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్

గుంటూరు (చైతన్యరథం): ప్రపంచంలో ఏ మార్పు రావాలని కోరుకుంటున్నావో ఆ మార్పు నీ నుండే మొదలవ్వాలని మహాత్మా గాంధీ ఎప్పుడో చెప్పారని, ఆ మహనీయుని స్ఫూర్తితో మార్పు మన నుండే మొదలయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశమంతా కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. జెండా పండుగ నాకు ఒక ఎమోషన్. ఇండిపెండెన్స్ డే అనగానే నాకు నా స్కూల్ డేస్ గుర్తొస్తాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అంటే ఒక హడావిడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి స్కూల్‌ను డెకరేట్ చేసే వాళ్ళం. స్కూల్ లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి తెలుసుకునే వాళ్ళం. ఫైనల్ గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బంప్స్ వచ్చేవి. ఆ మూమెంట్ ఈ రోజు మళ్ళీ నాకు గుర్తొచ్చింది. ప్రపంచంలో ఒకే ఒక్క పవర్ ఫుల్ వెపన్ ఉంది. ఇతర ఏ వెపన్స్ చెయ్యలేని పని అది చేస్తుంది. ఆ వెపన్ పేరే అహింస. ఆ వెపన్ మనకు ఇచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ తాత. అహింస, సత్యం, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో స్వాత్రంత్ర్యం సాధించారని మంత్రి లోకేష్ కొనియాడారు.

## తెలుగునేలది ప్రత్యేక చరిత్ర

స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో తెలుగు నేలకు ప్రత్యేక చరిత్ర ఉంది. బ్రిటిష్ వాడి తుపాకీకి గుండె చూపిన యోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించారు. “మాకొద్దీ తెల్లదొరతనం” అని నినదించారు గరిమెళ్ల సత్యనారాయణ. అమరజీవి పొట్టి శ్రీరాములు లాంటి ఎంతో మంది దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు మన తెలుగు నేలపైనే పుట్టారు. మన సమరయోధుల ఘనకీర్తి దేశానికి తెలిసేలా చేద్దాం. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పనిచేద్దాం. గుంటూరు జిల్లాలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మన జిల్లాలోని పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం జరిగింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో ఆందోళనలు జరిగాయి. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని తెనాలికి చెందిన ఏడుగురు ప్రాణ త్యాగం చేసారు. మంగళగిరిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులను, ఆనాటి ఘట్టాలను గుర్తు చేస్తూ ఒక మ్యూజియంను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## స్వాతంత్రోద్యమంలో చెరగని ముద్ర

స్వతంత్ర పోరాటంలో గుంటూరు నేలది చెరగని ముద్ర. మన జిల్లాకు చెందిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కన్నెగంటి హనుమంతు, పర్వతనేని వీరయ్య చౌదరి, తమనంపల్లి అమృతరావు వంటి ఎంతోమంది దేశభక్తులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. వారందరి సేవలను మనం గుర్తు చేసుకోవాలి. కులం, మతం, ప్రాంతం కంటే దేశం గొప్పది. అందరిలోనూ దేశ భక్తి ఉండాలి. దేశం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఒక్కటి అవ్వాలి. ఈ సందర్భంగా పెహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి మాట్లాడుకోవాలి. పాకిస్థాన్ ఉగ్రవాదులు పెహల్గామ్‌లో దాడులు చేసి 26 మంది అమాయకుల్ని చంపేసారు. గత ప్రభుత్వాల మాదిరి మనం కన్నీరు పెట్టుకొని ఇతర దేశాల సహాయం కోసం వెళ్ళలేదు. మన దేశ పవర్ ఫుల్ మిస్సైల్ మన ప్రధాని నరేంద్ర మోదీ.. పాకిస్తాన్‌కి సరైన శిక్ష వేసారు. ఆపరేషన్ సిందూర్‌తో మన పవర్ ఏంటో ప్రపంచానికి తెలియజేసారు. ఆపరేషన్ సిందూర్ జరిగేప్పుడు కొంతమంది సైనికులను కూడా మనం కోల్పోయాం. వారిలో మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్‌ను కూడా ఉన్నారు. మురళీ నాయక్ తల్లితండ్రులను నేను కలిసాను. వారికి ఒక్కడే కొడుకు. మురళీ నాయక్ సైన్యం లోకి వెళ్లడం వారికి ఇష్టం లేదు. ఆర్మీ కి వెళ్లొద్దు, నీకు ఏమైనా అయితే మేము తట్టుకోలేం అని బతిమిలాడితే.. అప్పుడు మురళీ నాయక్ ఒక్కటే చెప్పాడు.. నేను యుద్ధంలో చనిపోతే దేశం మొత్తం మీ కోసం నిలబడుతుంది అని. మురళీ నాయక్ లాంటి సైనికులు బోర్డర్‌లో పోరాడుతున్నారు కాబట్టే మనం ఇక్కడ స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి లోకేష్ అన్నారు.

## 5 ఏళ్ల అరాచక పాలనలో 30ఏళ్లు వెనక్కి

2019 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్‌లో చీకటి రోజులు చూసాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి నెట్టింది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడ్రెస్ లేకుండా పోయింది. 2024లో ప్రజలు చరిత్ర సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్లలో ఎన్డీయే ను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టారు. ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం చీకటి నుండి వెలుగు వైపు తొలి అడుగు వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనన్న కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు వేసారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కరించుకున్నాం. అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులు ఇచ్చింది. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. రాయలసీమ ఇండస్ట్రియల్ కారిడార్‌కి కేంద్రం సహకారం అందిస్తోంది. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మన నినాదం. అందుకు అనుగుణంగానే రాష్ట్రం నలుమూలలల వివిధ రకాల పరిశ్రమలు రప్పిస్తున్నాం. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే రూ.9.35 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. అందులో భాగంగా ఆర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, బిపిసిఎల్, టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, ఎల్జీ ఎలెక్ట్రానిక్స్, రెన్యూ ఇలా అనేక పెద్ద సంస్థలు ఏపీకి వస్తున్నాయని మంత్రి లోకేష్ వివరించారు.

## సూపర్ సిక్స్... సూపర్ హిట్

పేదలను పేదరికం నుండి బయటకు తీసుకురావడమే నిజమైన స్వాతంత్ర్యం అని నేను బలంగా నమ్ముతాను. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. పెన్షన్ రూ.4 వేలు చేసాం, దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్‌కే పరిమితం అయితే 15 వేలు ఇస్తున్నాం. నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఒక్కరిని బడికి పంపి, ఇంకొకరిని పనికి పంపాలి అనేది గత ప్రభుత్వ విధానం. కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారు. 67 లక్షల 27 వేల మంది పిల్లలకు రూ.10,091 కోట్లు అందించారు. అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకి 7 వేల సాయం మొదటి విడత కింద అందించాం. దీపం పథకం కింద 2 కోట్ల సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందించాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. మీ ప్రజా ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసిందని మంత్రి లోకేష్ అన్నారు.

## విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

విద్యా వ్యవస్థలో ఏడాదిగా సమూల మార్పులు తెచ్చాం. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థ ఉండాలి అని నేను బలంగా నమ్ముతాను. గత ప్రభుత్వ రంగుల, పేర్ల పిచ్చి మీరు చూసారు. కోడి గుడ్డు దగ్గర నుండి పిల్లలు వేసుకునే యూనిఫామ్ వరకూ పార్టీ రంగులు ఉండేవి. నేను విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత అనేక సంస్కరణలు తీసుకొచ్చాను. కేజీ నుండి పీజీ వరకూ కరిక్యులం మార్చాము. సెమిస్టర్ల వారీగా పాఠ్యపుస్తకాలు తీసుకొచ్చి పిల్లలకు బరువు తగ్గించాం. పుస్తకాల్లో నా ఫోటోలు లేవు, ముఖ్యమంత్రి ఫోటోలు లేవు. గతంలో 1200 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఉంటే ఇప్పుడు 9600 మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేసాం. మెగా పిటిఎం నిర్వహిస్తున్నాం. విద్యకు సంబంధించిన కార్యక్రమాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు స్కూల్స్‌లో నిర్వహించడానికి వీలులేదని ఉత్తర్వులు ఇచ్చాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టాం. స్టూడెంట్ కిట్‌కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టాం. పిల్లలకు నైతిక విలువలు నేర్పిస్తున్నాం. ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన నైతిక విలువల పుస్తకాలు విద్యార్థులకు ఇస్తున్నాం. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ఆపేసింది. నేను తిరిగి ప్రారంభించాను. యూనివర్సిటీలను ప్రక్షాళన చేస్తున్నాం. మంచి వ్యక్తులను వీసీలుగా నియమిస్తున్నాం. పాఠ్యపుస్తకాల్లో లింగసమానత్వం ఉండేలా ఇంటి పనుల ఫోటోలు చెరోసగం ఉండేలా చర్యలు తీసుకున్నాం. మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## యంత్రాంగానికి కృతజ్ఞతలు

గత ఏడాది కాలంలో గుంటూరు జిల్లాలో జరిగిన అభివృద్ధిని మీకు నివేదిక రూపంలో అందించాం. గుంటూరు జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, నా తోటి మంత్రులు, ప్రజాప్రతినిధులకు అధికారులకు, జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలుస్తున్న జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరయోధుల కుటుంబాలకు నా హృదయపూర్వక నమస్కారాలు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న కలెక్టర్, సత్వర న్యాయసేవలు అందిస్తున్న జిల్లా న్యాయమూర్తి, శాంతిభద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలకు, బ్యాంకర్లకు, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రజలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, డిఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నజీరుద్దీన్, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



- జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి నారా లోకేష్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- నృత్య ప్రదర్శనలతో అలరించిన బాలబాలికలను అభినందించిన మంత్రి
- ఉత్సాహంగా వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్ల సందర్శన

# పండుగ వాతావరణంలో పంద్రాగస్టు వేడుకలు













గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యాశక్తి శకటం, వ్యవసాయ శాఖ-ఉద్యానశాఖ శకటం, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ స్థాపన-ఏపీ ప్రభుత్వ లక్ష్యం అంటూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శకటం, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పూరి గుడిసె నుంచి పక్కా ఇంటికి అద్భుత ప్రయాణం- మీ కలలను సాకారం చేస్తామంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రదర్శించిన శకటం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-వెలుగు ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ వెలుగు శకటం, పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వర్ణ పంచాయతీ శకటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ- సంస్థ శకటం, స్వచ్ఛాంధ్ర ప్రాముఖ్యతను తెలియజేస్తూ గుంటూరు నగర పాలక సంస్థ రూపొందించిన శకటం, హెల్మెట్ ధారణ ప్రాముఖ్యతను వివరిస్తూ రవాణ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ, మహిళాభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ శకటం, అగ్నిమాపక శకటం ఆకట్టుకున్నాయి.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. 'మనదేశం- జగతికి సింగారం' అంటూ గుంటూరు బ్రాడీపేటకు చెందిన ఎస్‌ఎస్‌ఎన్వో గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం అలరించింది. జాతీయ పతాకం చేతబూని శ్రీపాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ విద్యార్థులు 'జయహో' గీతానికి చేసిన నృత్య ప్రదర్శన కన్నుల పండుగగా సాగింది. నటరాజ అకాడమీ- స్లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయభారత జనని అంటూ సాంప్రదాయ వేషధారణలో బాలికల శాస్త్రీయ నృత్య ప్రదర్శన వీనులవిందుగా సాగింది. 'మ్రోయింపు జయభేరీ' అంటూ రంగురంగుల వస్త్రాలతో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ విద్యార్థులు తమ వినూత్న నృత్య ప్రదర్శనతో సందడి చేశారు.

### అభినందించిన మంత్రి లోకేష్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తమ నృత్య ప్రదర్శనలతో సందడి చేసిన బాలబాలికలను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు.

విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు పురస్కారాలు అందజేశారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీవేంకటేశ్వర బాలకుటీర్‌కు ప్రథమ బహుమతి, ఎస్‌ఎస్‌ఎన్వో గవర్నమెంట్ హైస్కూల్‌కు ద్వితీయ బహుమతి, శ్రీపాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌కు తృతీయ బహుమతి, నటరాజ అకాడమీకి నాలుగో బహుమతి లభించింది. వీరితో పాటు చిరుధాన్యాల పంటల సాగును ప్రోత్సహిస్తున్న రైతు నేస్తం సంపాదకుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావును మంత్రి శాలువాతో సత్కరించి అవార్డు ప్రదానం చేశారు. శకటాల్లో విద్యా శకటం ప్రథమ స్థానంలో నిలవగా, డీఆర్‌డీఏ మెప్మా రెండో స్థానం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శకటం మూడో స్థానంలో నిలిచింది.

ఆయా శకటాలకు బహుమతులు ప్రదానం చేశారు. పోలీసులకు ఉత్తమ సేవా పథకం, సేవా పథకంతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ అందజేశారు.

అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఇస్రో ఏటా నిర్వహించే యువికా(యువ విజ్ఞాన కార్యక్రమం)కు ఎంపికై ప్రతిభ చూపిన గుంటూరు జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎస్.పవన్ దుర్గ, కే.లావణ్య, వి.సోమశేఖర్ లను మంత్రి అభినందించారు. జ్ఞాపికలను ప్రదానం చేశారు.

### ఉత్సాహంగా వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లు సందర్శన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి నారా లోకేష్ ఉత్సాహంగా సందర్శించారు. విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-వెలుగు, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా), గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం, ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా), వైద్య, ఆరోగ్య శాఖ, ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(పీఎం సూర్యఘర్), చేనేత, జౌళి శాఖ, ఆర్‌ఎస్‌ఈటీఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) బజార్, ఎస్సీ కార్పోరేషన్, వయోజన విద్య(అక్షరాంధ్ర), ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్, ఏపీ సూక్ష్మ నీటి సాగు పథకం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజలతో కలిసి ఫోటోలు దిగారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు.



# కన్నుల పండువగా...

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండుగగా జరిగాయి. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి లోకేష్..జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ నాగలక్ష్మితో కలసి ఓపెన్ టాప్ వాహనంపై ప్రాంగణాన్ని సందర్శించారు. తరువాత జిల్లా ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.




























చైతన్యరథం



# రాజ్ భవన్‌లో ఎట్ హెూం కార్యక్రమం

## హాజరైన మంత్రి నారా లోకేష్

విజయవాడ (చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఏపీ రాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎట్ హెూం కార్యక్రమానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కి పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎట్ హెూం కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులను మంత్రి లోకేష్ కలుసుకున్నారు.

















# స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఆర్థిక భద్రత

- నెలకు రూ.1500 నుంచి రూ.2 వేలు పొదుపు చేసుకునే అవకాశం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం
- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం
- బస్సుల్లో సీసీ కెమెరాలతో పూర్తిస్థాయి భద్రత
- జీరో ఫేర్ టిక్కెట్‌తో రాష్ట్రమంతటా ఉచితంగా ప్రయాణం
- స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ (చైతన్యరథం): విద్యార్థినులకుగానీ, మహిళలకుగానీ ఉచిత బస్సు ప్రయాణం పథకంతో నెలకు రూ.1500 నుంచి రూ.2 వేల మేర పొదుపు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం.. మహిళలతో మాట్లాడుతున్నపుడు వారి కళ్లలో ఆనందం చూస్తున్నాం.. ఉచిత బస్సు ప్రయాణం అంటే కేవలం రవాణా మాత్రమే కాదు.. వారి భద్రతకు తగిన విధంగా భరోసా ఇచ్చే గొప్ప పథకం అని, అందుకే ఈ పథకానికి స్త్రీ శక్తి పథకంగా పేరు పెట్టినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. మహిళలు బస్సుల్లో ప్రయాణించే సమయంలో బస్సులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు మహిళా కండక్టర్లకు పాకెట్ కెమెరాలను అమరుస్తామని పేర్కొన్నారు. దీని ద్వారా పూర్తి భద్రతతో మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే వీలు కలుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలో కీలకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అయిన స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ శుక్రవారం ప్రారంభించారు. ఉండవల్లి నుంచి విజయవాడ వరకూ మహిళలతో కలసి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ ప్రయాణించారు.

విజయవాడ బస్టాండ్ వద్ద నిర్వహించిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు గురించి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించానన్నారు. ఈ హామీ అమలు సాధ్యమేనా అని అడిగినపుడు ఆయన కచ్చితంగా సాధ్యమే.. త్వరలోనే అమలు చేద్దామని సమాధానం ఇచ్చారు. ఆర్థికంగా రాష్ట్రానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ముందుచూపుతో, ఆయన అనుభవంతో వాటిని అధిగమించి ఇచ్చిన హామీని నిలబెట్టిన ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. రాష్ట్రానికి ఉచిత బస్సు పథకం వల్ల ఏటా రూ.2 వేల కోట్ల భారం అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీ కచ్చితంగా నిలుపుకున్నాం. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పవన్ అన్నారు.

**ఆర్థిక భద్రత, ప్రయాణ స్వేచ్ఛ, సామాజిక గౌరవానికి ప్రతీక**

ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ఆర్థికంగా భద్రత ఉండటమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణ స్వేచ్ఛను కల్పించినట్లు అయింది. ఇది వారికి సమాజంలోనూ గౌరవం పెంచే చర్య. జీరో ఫేర్ టిక్కెట్ల ద్వారా మహిళలు 5 రకాల బస్సుల్లో రాష్ట్రంలో ఏ ప్రాంతానికి అయినా ఉచితంగా, భద్రంగా ప్రయాణం చేసుకునే వీలుంది. దీని కోసం 8,458 బస్సులు సిద్ధం చేశాం. ఏదైనా ఐడీ కార్డును చూపి వారు ప్రయాణం చేయవచ్చు. కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి పథకాలను అమలు చేశాం. భవిష్యత్తులో ఇచ్చిన ప్రతి హామీని సంపూర్ణంగా అమలు చేసేందుకు కృషి చేస్తాం. సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకొని ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని పవన్ చెప్పారు.

గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకొస్తూనే మరోవైపు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి వైపు నడకను మొదలుపెట్టాం. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయి. అమరావతి నిర్మాణానికి, విశాఖ స్టీల్ ప్లాంటు ఆర్థిక పుష్టికి కేంద్ర సర్కారు తగిన విధంగా తోడ్పాటునందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మరింత సుందరంగా మారబోతుంది. ప్రజలు మాపై పెట్టుకున్న భరోసాను వందశాతం నెరవేరుస్తామని పవన్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, రవాణా శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలతో సీఎం చంద్రబాబు పాలన

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఉద్ఘాటన - పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



అమరావతి (చైతన్యరథం): త్యాగమూర్తుల ఆశయాలకు అనుగుణంగా, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పాలన సాగించే నేతలుంటేనే స్వాతంత్ర్యానికి సార్థకత ఉంటుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబును ఆ కోవకు చెందిన నాయకుడుగా పల్లా అభివర్ణించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎంతోమంది సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమని గుర్తుచేశారు. బ్రిటిష్ వారిని తరిమివేసి స్వాతంత్ర్యం సాధించుకున్నప్పటికీ, మనం అనుకున్న లక్ష్యాలను చేరుకున్నామా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుజాతి గౌరవాన్ని పెంచడానికి తెలుగుదేశం పార్టీని స్థాపించారని, సమాజాన్ని సరైన మార్గంలో పెట్టడమే ఆయన లక్ష్యమని తెలిపారు. బ్రిటిష్ వారు దేశాన్ని రూ.4 లక్షల కోట్ల మేర కొల్లగొడితే, ప్రజలు నమ్మకంతో అధికారాన్ని ఒక వ్యక్తికి అప్పగిస్తే రూ.2 లక్షల కోట్లు దోచుకోవడం త్యాగమూర్తుల ఆత్మలకు క్షోభ కలిగించే చర్య అన్నారు. నాయకులకు డబ్బు పట్ల కాకుండా సమాజం పట్ల బాధ్యత ఉండాలని, త్యాగమూర్తుల ఆశయాలకు అనుగుణంగా నడిచే నాయకత్వం అవసరమన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు అలాంటి నాయకుడేన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు రోజుకు 16-18 గంటలు కష్టపడుతూ, గాడి తప్పిన సమాజాన్ని సరిచేయడానికి కృషి చేస్తున్నారని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్నారని వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమసమాజం కోసం రాజ్యాంగాన్ని రచించారని, నాయకులకు అధికార దాహం కాకుండా.. సమాజం పట్ల, కాలానికి అనుగుణంగా మారే చట్టాల పట్ల అవగాహన ఉండాలని సూచించారు. చట్టాలపై అవగాహన లేనివారు నాయకత్వం చేపడితే ప్రజాస్వామ్యం బలహీనపడుతుందన్నారు. గతంలో మూడు దశాబ్దాలుగా ఎన్నికలు జరగకపోవడం, ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యాన్ని పాతరేయడమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో పోటీతత్వం, ఓటు వేసే స్వేచ్ఛ చాలా ముఖ్యమన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం త్యాగమూర్తుల కల అని, ఆ కలలను సాకారం చేయడానికి వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు.

అనంతరం మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆరోజు దేశంలోని 29 కోట్ల మంది జనాభాలో 15 కోట్ల మంది పాల్గొన్నారు. వారి పోరాటాలకు తలొగ్గి బ్రిటిష్ వారు భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చారు. 2047 నాటికి స్వాతంత్ర్యానికి వంద ఏళ్ళు నిండబోతున్న నేపథ్యంలో నేటి తరానికి స్వాతంత్ర్య ఉద్యమం గురించి పాఠ్యపుస్తకాల ద్వారా మాత్రమే తెలుస్తోందన్నారు. స్వాతంత్ర్యం అంటే ఏమిటి, ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అనే దానిపై యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్య విలువలు దేశంలో ఏ స్థాయిలో క్షీణించాయో చెప్పడానికి మొన్న జరిగిన పులివెందుల ఎన్నికల్లో నేను కూడా ఓటు వేయొచ్చా అని ప్రజలు అడగటమే నిదర్శనమన్నారు. దీనిని బట్టి అక్కడ అప్రజాస్వామ్యం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. స్వాతంత్ర్యం అంటే దేశంలోని ప్రజలకు ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కులు ఉన్నప్పుడే దానికి నిజమైన అర్థం వస్తుందన్నారు. అందువల్ల, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను గౌరవించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాదెండ్ల బ్రహ్మం, ఏవీ రమణ, పర్చూరి కృష్ణ, గొట్టెముక్కుల రఘురామకృష్ణం రాజు, పాతర్ల రమేష్, సత్యవాణి, వల్లూరు కిరణ్, పులి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి లాల్‌జాన్ బాషా సేవలు ఎనలేనివి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా నివాళి
- కేంద్ర కార్యాలయంలో ఘనంగా వర్ధంతి



అమరావతి (చైతన్యరథం): మాజీ పార్లమెంట్ సభ్యుడు, టీడీపీ సీనియర్ నాయకుడు లాల్‌జాన్ బాషా వర్ధంతి సందర్భంగా శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్ జాన్ బాషా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం నిస్వార్థంగా పని చేశారన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా గుంటూరు ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, సీనియర్ నాయకుడిగా పార్టీకి అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు. 2013లో రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

అనంతరం మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ.. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు లాల్ జాన్ బాషా సేవలను స్మరించుకుంటూ. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. లాల్ జాన్ భాషా మైనార్టీ కమ్యూనిటీ నుంచి నాయకుడిగా ఎదిగి, ఎన్జీ రంగా వంటి బలమైన నాయకుడిని ఓడించి తన సత్తా చాటారని అన్నారు. గుంటూరులో ఎమ్మెల్యేగా, ఎంపీగా గుర్తింపు పొంది, ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆయన నిస్వార్థంగా సేవలందించారని, మైనార్టీ కమ్యూనిటీలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకులలో లాల్ జాన్ బాషా ఒకరని తెలిపారు. 2013లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవీ రమణ, పర్చూరి కృష్ణ, నాదెండ్ల బ్రహ్మం, గొట్టెముక్కుల రఘురామకృష్ణం రాజు, పాతర్ల రమేష్, సత్యవాణి, వల్లూరు కిరణ్, పులి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ విధానాల లక్ష్యం కావాలి

**శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు - అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్యం ద్వారా మనకు స్వేచ్ఛ లభించింది గానీ, ప్రతి ఒక్కరూ వారి బాధ్యతలను తెల్సుకుని మన ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవిస్తూ సమాజాభ్యున్నతికి కృషి చేస్తేనే దానికి సార్ధకత వస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు అన్నారు. విలువలకు కట్టుబడుతూ సాగించే సమర్ధవంతమైన పాలనే ప్రజాస్వామ్యానికి కీలకమన్నారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న స్పీకర్ ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్స శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ ఆగష్టు 15వ తేదీ అనేది పరాయి పాలన నుంచి మనకు స్వేచ్ఛ లభించిన శుభ దినమని పేర్కొన్నారు. బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి కలిగి కోట్లాది మంది ప్రజల కలలు సాకారమైన రోజని అన్నారు. ఆనేకమంది యోధుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామ రాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మువన్నెల జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వంటి ఎందరో మహనీయుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తించు కోవాలన్నారు. ముఖ్యంగా ఈనాటి యువత స్వాతంత్ర్యయోద్యమ చరిత్రను తెల్సుకోవాల్సిన అవసరం ఉందని అయ్యన్న పాత్రుడు సూచించారు. ప్రతి ప్రజా సమస్యపైనా శాసన సభలో చర్చ జరగాలని, ప్రభుత్వాలు తీసుకొచ్చే ప్రతి నూతన విధానం ప్రజల శ్రేయస్సు కోసమే ఉండాలని, అదే మన లక్ష్యమన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికైన అసెంబ్లీ సమావేశాలకు కొంతమంది ఎంఎల్ఏలు హాజరు కావడం లేదని, అది వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఇకనైనా ప్రతి సభ్యుడూ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై సభలో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కే రఘురామ కృష్ణరాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, పలువురు ఉప కార్యదర్శులు, ఇతర అధికారులు, అసెంబ్లీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలి

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎస్ విజయానంద్**



అమరావతి (చైతన్యరథం): 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన వేడుకలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతిపిత మహాత్మాగాంధి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎస్ మాట్లాడుతూ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు అనేకమంది తమ ప్రాణ త్యాగాలు చేశారని ఆ మహనీయులందరి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్, త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామ రాజు వంటి మహనీయులతో పాటు ఆనాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిద్దామన్నారు. సమాజంలోని పేదల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేస్తున్నాయన్నారు. ఆయా పథకాలను గ్రామ స్థాయి వరకూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికు సక్రమంగా అందేలా అందరం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందనాకనరు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించే ఉద్యేశ్యంతో ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర పీ-4 ఫౌండేషన్‌ను ప్రారంభించిందన్నారు. ఆ కార్యక్రమాన్ని విజయంవంతంగా అమలు చేసేందుకు అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని సీఎస్ పిలుపు ఇచ్చారు. పర్యావరణానికి మరీ ముఖ్యంగా మానవాళి మనుగడకు ముప్పుగా తయారౌతున్న ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారీగా తగ్గించేందుకు 2026, జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఏపీని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు వెల్లడించారు. దానిలో భాగం గానే రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్(ఒకసారి వాడి పడేసే)ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామని తెలిపారు. దశల వారీగా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, ఇతర పట్టణాలు, గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, సీఎస్ఓ మల్లిఖార్జున, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, సచివాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు సీఎస్ విజాయనంద్ మిఠాయిలు పంపిణీ చేశారు.

## మహనీయుల త్యాగఫలితమే నేటి స్వాతంత్ర్యం

- పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళికలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఒంగోలు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి



ఒంగోలు (చైతన్యరథం): ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాలు, కృషి ఫలితమే నేటి స్వాతంత్ర్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్. దామోదర్‌తో కలసి మంత్రి డా. స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు వందనాన్ని స్వీకరించారు.

అనంతరం జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయామూర్తులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, మీడియా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా మంత్రి డా. స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులకు నా నమస్సుమాంజలి, అమర్ వీరులకు నా నివాళులు ఆర్పిస్తున్నానన్నారు. ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగం, కృషి ఫలితంగా 1947 ఆగష్టు15వ తేదీన మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అలాగే మనదేశ సరిహద్దులలో వారి జీవితాల్ని పణంగా పెట్టి మనల్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులకు, మాజీ సైనికులకు అందరికీ నమస్సుమాంజలులు తెలియజేస్తూ, అమరులైన సైనికులకు నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంజలిఘటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిన మన సైనికులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి, హంగు, ఆర్భాటాల్లేకుండా సమర్థవంతమైన పారదర్శకమైన పాలన సాగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వరరుల సమర్ధ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రణాలికలు రూపొందిస్తున్నట్లు మంత్రి డా. స్వామి తెలిపారు. జిల్లా ప్రగతిపై సమగ్రంగా తన సందేశాన్ని వివరించారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, దివంగత గన్నవరపు వందనం కుమారుడు భాస్కర్ రావు, దివంగత కరవాది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరి రావు, దివంగత మాటుమడుగు సుబ్రహ్మణ్యం కుమార్తె దాసరి నాగ సులోచనలను, మాజీ సైనికులను మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి, సన్మానించారు.

### ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్‌టిసి), ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ శకటాల ప్రదర్శనకు వ్యవసాయ, అనుబంధ శాఖల శకటానికి మొదటి బహుమతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖల శకటాలకు సంయుక్తంగా రెండో బహుమతి, విద్యా శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందచేశారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు జెడ్‌పీహెచ్ కేజీబీవీ పేస్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఒంగోలు లోని డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, గుంటూరు ఆక్స్ ఫోర్డ్ ఉన్నత పాఠశాల, జెడ్‌పీహెచ్ ఆలకూరపాడు, కేజీబీవీ బిట్రగుంట, సూర్య ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతి కాలేజీ, పేస్ కాలేజీ విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ బిట్రగుంట విద్యార్థుల ప్రదర్శనకు సంయుక్తంగా మొదటి బహుమతి, జెడ్‌పీహెచ్ ఆలకూరపాడు, గుంటూరు ఆక్స్ ఫోర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు సంయుక్తంగా ద్వితీయ బహుమతి, సూర్య ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతి కాలేజీ విద్యార్థుల ప్రదర్శనకు సంయుక్తంగా తృతీయ బహుమతి లభించగా, పేస్ కాలేజీ విద్యార్థుల ప్రదర్శనకు ప్రోత్సాహక బహుమతి లభించగా, సంబందిత పాఠశాలల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మంత్రి మెమోంటోలను అందచేశారు.

### ఆకట్టుకున్న ప్రభుత్వ స్టాల్స్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మెప్మా, ఆర్ డబ్ల్యూ ఎస్., మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, ఉద్యాన శాఖ, జల వనరుల శాఖ, మత్స్య శాఖ, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, మైన్స్, పశు సంవర్ధక శాఖలు, ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు పై ప్రత్యేకంగా స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. మైన్స్ శాఖ స్టాల్‌కు మొదటి బహుమతి, పశు సంవర్ధక శాఖ స్టాల్ కు ద్వితీయ బహుమతి, మెప్మా శాఖకు తృతీయ బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు, మంత్రి మెమోంటోలను అందచేశారు.

### ప్రశంసా పత్రాలు

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగస్తులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మొత్తం 465 మందికి మంత్రి ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ డా. పెదపూడి విజయ కుమార్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.కె రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

**- అనకాపల్లిలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన హెూంమంత్రి వంగలపూడి అనిత**



అనకాపల్లి (చైతన్యరథం): మహిళా సాధికారతే పరమాధిగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేర్చిందని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని అనకాపల్లిలో శుక్రవారం మంత్రి అనిత ప్రారంభించారు. మంత్రి స్వయంగా ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ కొట్టి ప్రయాణికురాలికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. స్త్రీల భద్రత కోసం బస్సులో సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా పెడతామన్నారు. ఎస్ఓఎస్ ద్వారా అప్రమత్తం చేయడం, ప్రమాదాలు జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్ సహా తర్వాత వచ్చే బస్ స్టేషన్ వివరాలను కూడా ప్రకటించే అత్యాధునికి టెక్నాలజీతో ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళా.. 'శక్తి యాప్'ను డౌన్ లోడ్ చేసుకుని ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఈ పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా పక్కాగా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరొషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, ఉమ్మడి విశాఖ డీసీఎంఎస్ చైర్మన్ కోట్నీ బాలాజీ గారు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, అనకాపల్లి ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ప్రవీణ, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు సహా మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించడం మరచిపోలేని అనుభవంగా మంత్రి అనిత పేర్కొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

**- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం**

**- ఇంటి పట్టాలు మహిళల పేర్ల మీదే ఇస్తాం**

**- ఒంగోలులో స్త్రీశక్తి పథకం ప్రారంభించిన మంత్రి డోలా**



ఒంగోలు (చైతన్యరథం): మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగానే వారికి ఉచిత ప్రభుత్వ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. శుక్రవారం ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రకాశం జిల్లా కేంద్ర ఒంగోలు బస్టాండ్‌లో ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు. విజయవాడ బస్టాండులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించగా, దానికి అనుబంధంగా ఒంగోలులోని బస్టాండులో ఏర్పాటుచేసిన పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీరు వీక్షించారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి స్వామితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తున్నట్లు చెప్పారు. అధిక మొత్తంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు, దీపం - 2, మెగా డీఎస్సీ నిర్వహణ, ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు. తాజాగా ఆర్టీసీ బస్సులలోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి చేస్తున్నామన్నారు. మన జిల్లా మహిళలు కేవలం మన జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల్లోనూ ఈ వెసులుబాటు ఉపయోగించుకోవచ్చు అన్నారు. ప్రకాశం జిల్లాలో ఐదు ప్రజా రవాణా డిపోలు ఉండగా మొత్తం 485 బస్సులు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రతిరోజూ 1.50 లక్షల మంది ప్రజలు ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద వీటిలో 326 బస్సులను ( పల్లె వెలుగు - 248, అల్ట్రా పల్లె వెలుగు - 4, ఎక్స్ ప్రెస్ - 74 ) కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ బస్సుల ద్వారా 1.20 లక్షల మంది మహిళలకు లబ్ధి కలుగుతుందని వివరించారు. జిల్లాలోని 13 లక్షల మంది మహిళలూ ఈ పథకం కింద ప్రయోజనం పొందుతారని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేసే ఇళ్ల స్థలాలకు కూడా మహిళల పేరుతోనే పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. రైతులకు కూడా త్వరలోనే పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మహిళా సాధికారతకు, ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి డా.స్వామి పునరుద్ఘాటించారు.

# సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి

**- ఏలూరులో స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభించి మంత్రి కొలుసు పార్థసారథి**



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు ఆర్టీసీ కొత్త బస్టాండ్‌లో పండుగ వాతావరణంలో స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభమైయింది. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి ఈ పథకాన్ని ప్రారంభించి నూజివీడు వెళ్లే బస్సులో ప్రయాణం చేశారు. అదే విధంగా జిల్లాలోని ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు, చింతలపూడి, నియోజకవర్గాలకు సంబంధించిన బస్సులను కూడా ఆయా ఎమ్మెల్యేలు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని మహిళా పక్షపాతిగా పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హమీల్లో భాగంగా స్త్రీశక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేవలం ఆధార్ ఉంటే చాలు బస్సులో ప్రయాణించవచ్చని, ఎలాంటి నిబంధనలు లేవని పేర్కొన్నారు. అన్ని వయస్సుల మహిళలు దీనికి అర్హులేనని, ఇందులో అనర్హులంటూ ఎవరూ లేరన్నారు. కూటమికి ప్రజలు అందించిన విజయా న్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నామన్నారు. దేశంలో ఏరాష్ట్రం కూడా పింఛన్ల పంపిణీలో మనకు దరిదాపుల్లో లేదన్నారు. ఎంత భారమైనప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. ప్రతిరోజు 35 వేల మంది మహిళలు జిల్లాలో ప్రయాణిస్తారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారనే చులకన భావన ఎంతమాత్రం ఉండకూడదని ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెలగాలని ఆర్టీసీ సిబ్బందికి ఆయన సూచించారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ మహిళల సంక్షేమం టీడీపీతోనే మొదలైయిందన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మహిళలకిచ్చిన హామీని నిలబెట్టుకుని స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. తమ నియోజకవర్గంలో పాత సర్వీసులను పునరుద్ధరించాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో కైకలూరు, ఉంగుటూరు, చింతలపూడి ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, విజయవాడ ఆర్‌టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, తదితరులు ప్రసంగించారు. ఏలూరులో మహిళల ఉచిత బస్సును దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా నడిపి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టిక్కెట్ తీసుకుని బస్సులో ప్రయాణం చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి నూజివీడు బస్సులో మహిళలతో పాటు ప్రయాణం చేసివారి అభిప్రాయం తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, షెడ్యూల్ కులాల ఆర్థిక సంస్థ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, జిల్లా ప్రజారవాణా అధికారి షబ్నమ్, ఆర్‌టీసీ డీఎం బి. వాణి, డీఎస్పీ శ్రావణ్ కుమార్, పలువురు రవాణా, ఆర్‌టీసీ అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు

**- మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**- చీరాలలో స్త్రీశక్తి పథకం ప్రారంభం**



చీరాల (చైతన్యరథం): సూపర్ సిక్స్ హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీల్లో భాగంగానే స్వాతంత్ర్య దినోత్సం రోజున స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని బాపట్ల జిల్లా చీరాలలో శుక్రవారం మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, ఉచిత ప్రయాణానికిగా జీరో ఫేర్ టికెట్ ను జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించామని, గుర్తింపు కార్డు చూపించి ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రం అంతటా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఉన్న 74% బస్సులను ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకానికి కేటాయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1,000 కొత్త బస్సులను కొనుగోలు చేశామన్నారు. 13 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించిన పాత బస్సులను మార్చామని మంత్రి వెల్లడించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, ఐదేళ్లలో సర్వనాశనం చేశారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బస్సులకు సరైన మెయింటెనెన్స్ లేక ప్రయాణం మధ్యలో ఆగిపోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. వైసీపీ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంలో తిరిగి గాడిన పెడుతున్నారన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకొస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ హామీలన్నీ అమలు చేస్తున్నారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేసి తల్లుల ఖాతాలో రూ.13 వేలు జమ చేశారన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రూ.5కే పేదల అకలి తీరుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వ చిత్తశుద్ధి

**- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**- సాలూరులో స్త్రీశక్తి పథకం ప్రారంభం**



సాలూరు (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన హామీని అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలోని మహిళలందరూ ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థికంగా భరోసా లభిస్తుందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం రోజూ ప్రయాణించే మహిళలకు నెలకు రూ.1000 నుంచి 1500 వరకు ఆదా అవుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా వెసులుబాటు వస్తుందన్నారు.

# ఆడబిడ్డలకు అండగా సీఎం చంద్రబాబు

**- రాయచోటిలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రాయచోటి (చైతన్యరథం): ఆడబిడ్డలకు సీఎం చంద్రబాబు అన్ని విధాలా అండగా ఉంటున్నారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్టీసీ బస్టాండ్‌లో మంత్రి మండిపల్లి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే పథకానికి స్వాతంత్ర దినోత్సవం రోజు శ్రీకారం చుట్టాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. సీఎం చంద్రబాబు తొలినుండీ మహిళల కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు అర్థిక భరోసా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్టీసీ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు వరం స్త్రీ శక్తి పథకం

**- తిరుపతిలో ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



తిరుపతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం మహిళలకు వరంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని తిరుపతి బస్టాండ్‌లో శు క్రవారం మంత్రి రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకం అమలు ద్వారా సూపర్ సిక్స్ హామీల అమలులో మరో ముందడుగు పడిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని మహిళలు పల్లె వెలుగు ఆల్ట్రాపల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ వంటి ఆర్టీసీ సర్వీసులలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్ ఓటర్ కార్డు రేషన్ కార్డు వంటివి చూపించి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తిరుపతిలో వెంకటేశ్వర స్వామి పాదాల చెంత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. జిల్లాలోని 11 డిపోల పరిధిలోని 177 రూట్‌ల్లో 356 బస్సుల్లోమహిళలు ఈ అవకాశం వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక చేయూత ప్రభుత్వ లక్ష్యం

**- మచిలీపట్నంలో స్త్రీశక్తి పథకం ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసి శక్తివంతులుగా తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సును మంత్రి రవీంద్ర లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి స్వయంగా కండక్టర్ దుస్తులు వేసుకొని మహిళలకు స్త్రీ శక్తి టికెట్లు అందజేసి నగరంలో కాసేపు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని స్వాతంత్ర్య దినోత్సవం రోజున నెరవేర్చారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు కనీసం నెలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుందన్నారు. ఆ డబ్బును ఇంకా ఏదైనా మంచి కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయితే ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వంలో ఒక్కొక్క సమస్యను అధిగమించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. మహిళలకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ ప్రభుత్వానికి తోడుగా అండగా నిలవాలని కోరారు.

# సూపర్ సిక్స్‌లో మరో అడుగు

**- రాజమహేంద్రవరంలో స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన మంత్రి దుర్గేష్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల న్నింటినీ అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం అమల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, స్థానిక ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తదితరులతో కలిసి మంత్రి దుర్గేష్ బస్సులో ప్రయాణించారు. మహిళలకు ఇచ్చే తొలి జీరో ఫేర్ టికెట్‌ను తన చేతుల మీదుగా అందించారు. మహిళా ప్రయాణికులు ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తూర్పుగోదావరి జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం కోసం దాదాపు 186 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఏసీ, సూపర్ లగ్జరీ, నాన్ స్టాప్ బస్సులు మినహా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ తదితర 5 కేటగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. మహిళలు మాత్రమే కాకుండా ట్రాన్స్ జెండర్లకు సైతం ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం విప్లవాత్మక చర్యగా భావిస్తున్నామన్నారు. సమాజంలో సరైన ఆదరణకు నోచుకోని ట్రాన్స్ జెండర్ల సమస్యలను సైతం గుర్తించి వారికి చేదోడు వాదోడుగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ పథకంలో వారిని భాగస్వామ్యులను చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నారన్నారు. కాగా ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేసినందుకు సీఎం, డిప్యూటీ సీఎంలకు మంత్రి దుర్గేష్, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం

**- మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించిన మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతిగా జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు శు క్రవారం ప్రారంభించారు. శివదేవుని చిక్కాల గ్రామంలో పెద్ద సంఖ్యలో హాజరైన మహిళల సమక్షంలో ఆయన బస్సును జెండా ఊపి ప్రారంభించారు. మహిళలు, కూటమి నాయకులతో కలిసి గ్రామం నుంచి పాలకొల్లు ఆర్టీసీ బస్టాండ్ వరకు మంత్రి రామానాయుడు ప్రయాణించారు. మార్గమధ్యంలో ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో హారతులిచ్చి స్వాగతం పలికి మంత్రి రామానాయుడిపై పూల వర్షం కురిపించారు. బస్సులో మహిళలతో మంత్రి రామానాయుడు కూటమి ప్రభుత్వ పనితీరు, అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులపై మాటామంతి కలపగా వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం తో రాష్ట్ర జనాభాలో సగభాగమైన 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నాడు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం నుండి, నేడు ఆరోగ్య సంరక్షణ కోసం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వరకు అందిస్తున్నది కూటమి ప్రభుత్వమేనన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా డ్వాక్రా సంఘాలను తీసుకువచ్చింది చంద్రబాబేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయన్నారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఏపీ బ్రాండ్‌ను నాశనం చేశాడన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేశాడన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన పాలకొల్లు ప్రజల రుణం తీర్చుకునేలా అహర్నిశలు శ్రమిస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్, బోనం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, తులా రామలింగేశ్వరరావు, పాముల రజనీ కుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం నాని, పెనుమత రాంబద్ర రాజు, పీతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళామణులారా... ఉచిత బస్సు సిద్ధం!



శ్రీకాకుళంలో టిక్కెట్లు అందిస్తున్న ఎంపీ కలిశెట్టి



మహిళలతో కలిసి ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే విజయ్

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ఉచిత ప్రయాణ పథకం అధికారికంగా అమల్లోకి వచ్చింది. విజయవాడలో సీఎం చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని లాంచనంగా ప్రారంభించగా, ఆయనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.62 కోట్ల మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఈ సౌకర్యం పొందనున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో జీరో ఫేర్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో సంభాషించారు. మహిళల కోసం ఉచిత ప్రయాణ పథకం అమలు స్పష్టంగా కనిపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు ప్రారంభించారు. పథకం వర్తించే బస్సులను సులభంగా గుర్తించేందుకు వాటిపై ప్రత్యేక స్టిక్కర్లు అంటిస్తున్నారు. దీంతో మహిళా ప్రయాణికులు గందరగోళానికి లోనవకుండా చూసుకుంటున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సులు ఆకుపచ్చరంగులో ఉండటంతో ఈజీగానే గుర్తుపట్టవచ్చు. అయితే ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఒకేలా ఉండటం వల్ల మహిళలు కన్ఫ్యూజ్ అయ్యే చాన్స్ ఉంది. ఇందులో కేవలం ఎక్స్‌ప్రెస్ బస్సులకే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంది. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్ బస్సుల్లో మాత్రం సాధారణ టిక్కెట్ తీసుకోవాలి. ఈ గందరగోళం లేకుండా చేసేందుకు.. స్త్రీశక్తి పథకం వర్తించే బస్సులపై ఇప్పటికే కొన్ని చోట్ల ప్రత్యేక గుర్తింపు స్టిక్కర్లు అంటించారు.



జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ



పెద్దాపురంలో ఎమ్మెల్యే చినరాజప్ప



తునిలో ఎమ్మెల్యే యనమల దివ్య



మహిళలతో కలిసి ప్రయాణిస్తున్న కుడుపూడి



జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



పిఠాపురంలో పథకాన్ని ప్రారంభిస్తున్న వర్మ



ఎంపీ బి.కే పార్థసారథి, పరిటాల శ్రీరాం ప్రయాణం



రాజోలులో పథకాన్ని ప్రారంభిస్తున్న కూటమి నేతలు



పి. గన్నవరంలో ఉచిత బస్సు పథకం ప్రారంభం



ముమ్మిడివరంలో రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే



అనంతపురంలో ప్రయాణీకులతో ముచ్చటిస్తూ



ఏలూరులో పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ పుట్టా



సత్తెనపల్లిలో రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా



పాతపట్నంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



రంపచోడవరంలో టిక్కెట్లు తీస్తున్న ఎమ్మెల్యే శిరీష

# ఫ్రీ బస్.. రైట్.. రైట్..



వేమూరిలో ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



పాడేరులో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న గిడ్డి ఈశ్వరీ



రాజోలులో జెండా ఊపి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న నేతలు



పుట్టపర్తిలో ప్రయాణీకులకు టిక్కెట్లు ఇస్తున్న మంత్రి ఎస్ సవిత



ఒంగోలులో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్



కురుపాంలో జెండా ఊపి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



గురజాలలో దగ్గరుండి వృద్ధురాలిని బస్ ఎక్కిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని



సాలూరులో మహిళలతో కలిసి ప్రయాణిస్తున్న మంత్రి గుమ్మిడి



శ్రీ శక్తి బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర



చీరాలలో ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



మడకశిరలో జీరో టెక్కుట్లు అందిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు



మండపేటలో ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ళ

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**●ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ అమలు... జిల్లా సమగ్రాభివృద్దే ప్రధాన ధ్యేయంగా కృషి**

**●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ దిశగా అనునిత్యం ప్రజానీకానికి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన 79వ పంద్రాగస్టు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి, పతాకావిష్కరణ చేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా సమగ్రాభివృద్ధిపై తన సందేశం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జిల్లాలో అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం, సమున్నత రీతిలో ప్రాధాన్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఆర్థికంగా సామాజికంగా అంతా రాణించాలి అన్న సదుద్దేశంతో, జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వీలుగా అన్ని వర్గాలకూ సముచిత స్థానం ఇస్తూ పాలన సాగిస్తున్నామని అన్నారు. 75 ఏళ్ల శ్రీకాకుళం జిల్లా ప్రస్థానం ఎంతో గొప్పదని కొనియాడారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఆ రోజు ఇచ్చిన ఎన్నికల హామీకి కట్టబడి సామాజిక పింఛను (ఎన్టీఆర్ భరోసా)ను మూడు వేలు నుంచి నాలుగు వేలుకు పెంచామని, తదనుగుణంగా జిల్లాలో 3 లక్షల 12 వేల 550 మందికి లబ్ధిచేకూరుస్తున్నామని, ఇందుకు ప్రతి నెలా 132 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని అన్నారు. దీర్ఘ కాల వ్యాధిగ్రస్తులకు ఆ రోజు ఇచ్చిన పది వేల రూపాయల పింఛనును పదిహేను వేలు చేశామని తెలిపారు. ఇంకా గత ప్రభుత్వం స్పౌజ్ కోటాలో ఇచ్చే పింఛనును నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే 5 వేల 636 మందికి స్పౌజ్ పింఛన్లు అందించింది. దీపం పథకం కింది జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షల 92 వేల 825 మంది లబ్ధిదారులుండగా, ఇందుకు 36.41కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం. స్త్రీ శక్తి అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పంద్రాగస్టు కానుకగా మహిళలంతా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నాం." "ఈ సౌకర్యం గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. అలానే ఉపాధి హామీ పథకం గ్రామీణ రహదారులకు మోక్షం కల్పిస్తూ.. గత ఆర్థిక సంవత్సరంలో రూ.942.64 కోట్లు మంజూరు చేశాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.320.82 కోట్లు మంజూరయ్యాయి. అలానే నాబార్డు నిధులు రూ.26.95 కోట్లు మంజూరు చేశాం. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధికి రూ.15.55 కోట్లు మంజూరు చేశాం. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 2026 కోట్ల పంట రుణాలు మంజూరు చేశాం. వ్యవసాయదారులకు అండగా ఉంటూ పెట్టబడి సాయం కింద ఈ ఏడాది అన్నదాత సుఖీభవ (తొలి విడతగా) 186 కోట్ల రూపాయలు (కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి) అందించాం. అలానే రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశాం." "పశు సంరక్షణలో భాగంగా పశువుల బీమా కింద సంకర జాతి ఆవులకు 30వేల రూపాయలు, గొర్రెలు, మేకలకు 6 వేల రూపాయల చొప్పున 351 మందికి బీమా పరిహారం అందించాం. ఉద్యానవన శాఖకు సంబంధించి రెండు వేల ఐదు వందల హెక్టార్లకు 20.40 కోట్ల రూపాయల రాయితీతో బిందు, తుంపర్ల సేద్యానికి సంబంధించి పరికరాలు అందించాం. మత్స్యకార భరోసా కింద జిల్లాలో 15,548 మంది మత్స్యకారులకు ఇరవై వేల రూపాయల చొప్పున 31 కోట్ల రూపాయలు చెల్లించాం. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం." అని పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ఫ్రీ బస్సు పథకం దోహదపడుతుంది



విశాఖపట్నం (చైతన్యరథం): మద్దిలపాలెం బస్టాండ్‌లో స్థానిక ఎంపీ భరత్, బీజేపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, జిల్లా కలెక్టర్ హరీంధరప్రసాద్‌తో మరియు కూటమి నాయకులతో కలిసి మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా, సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా స్త్రీ శక్తి - ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. అనంతరం స్వయంగా మద్దిలపాలెం నుంచి ఆర్కే బీచ్ వరకు బస్సులో ప్రయాణించి ఫ్రీ బస్సు వల్ల కలిగే లబ్ది గురించి మహిళలను అడిగి తెలుసుకున్నాను. బీచ్ వద్ద అరకు కాఫీ స్టాల్ వద్ద ఆగి కాఫీ తాగుతూ స్థానిక ప్రజలతో మరియు కాఫీ లవర్స్‌తో ముచ్చటించి ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు కలిగే ప్రయోజనాలు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి అరా తీసాను. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఏపీఎస్ఆర్టీసీలో ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా రాష్ట్రమంతా ఆధార్ కార్డు, ఓటరు కార్డు చూపించి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నాం. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ఆడబిడ్డలకు ఆర్థిక లబ్ది చేకూర్చే ఈ స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు దోహదపడుతుంది అనడంలో సందేహం లేదు. మహిళా సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఉన్న చిత్తశుద్ధికి స్త్రీ శక్తి పథకం నిదర్శనంగా నిలుస్తోంది. పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కండక్టర్‌గా మారిన ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకం రావులపాలెంలో ప్రారంభం సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారు రావులపాలెం నుంచి ముక్కామల వరకూ బస్సులో ఆర్డీవో శ్రీకర్‌తో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కండక్టర్ అవతారం ఎత్తారు. ముందుగా తాను టిక్కెట్టు కొనుక్కుని తర్వాత బస్సులో ప్రయాణిస్తున్న ప్రతి మహిళకు స్త్రీ శక్తి జీరో టికెట్ తానే స్వయంగా అందజేశారు. మహిళలతో ఉచిత బస్సు పథకం యొక్క ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వద్ద ఉచిత బస్సు పథకంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లకు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వంలో తమకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని వారు అన్నారు. అనంతరం బండారు మాట్లాడుతూ విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు, చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవించే మహిళలకు స్త్రీ శక్తి పథకం ఒక వరం లాంటిదని అన్నారు.

# ఏలూరులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**●జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**●కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలనను అందిస్తుందని వెల్లడి**




ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తికరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ... భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించిన మహనీయులను స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యతపై మనందరిపై ఉందన్నారు. వారి కలలను సాకారం చేసేందుకు మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు అంకురార్పణ చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలనను అందిస్తున్నదన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి తిరిగి పోలవరం పనులు పునర్జైవం పొందాయన్నారు. నదుల అనుసంధానంలో కీలకమైన పోలవరం ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తిచేసేందుకు అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టామన్నారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నామన్నారు. జీరో పావర్టీ కోసం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. పేదరికం లేని సమాజం కూటమి ప్రభుత్వ విధానమని ఆయన పేర్కొన్నారు.

# నందిగామలో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం లాంఛనగా ప్రారంభం




నందిగామ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం నందిగామ పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై, ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో నందిగామ నుండి కంచికచర్ల వరకు ప్రయాణించి, ఈ పథకం ప్రాముఖ్యతను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "మహిళల ఆర్థిక స్వావలంబన మరియు సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ స్త్రీ శక్తి పథకం ఒక మైలురాయి. ఈ పథకం ద్వారా మహిళలు, బాలికలు మరియు ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇది వారి విద్య, ఉద్యోగం మరియు వ్యాపార అవకాశాలను మెరుగుపరుస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**●నిర్వాహకులకు మంత్రి సుభాష్ అభినందనలు**



రామచంద్రపురం (చైతన్యరథం): పేద ప్రజల కోసం రోటరీ క్లబ్ కాకినాడ అందిస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి సుభాష్ సందర్శించి రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షుడు తడాల బుజ్జి (సత్యనారాయణ)ను ప్రత్యేకంగా అభినందించారు. రోటరీ క్లబ్ ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు, ఉచితంగా మందులు, వ్యాక్సిన్లు మంత్రి సుభాష్, రోటరీ క్లబ్ కాకినాడ ప్రెసిడెంట్ తడాల బుజ్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రికీ హాస్పిటల్, రికీ ట్రినిటీ, వైద్యులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబూరావు, నాయుడు మాస్టర్, ఏసుదాసు, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బుద్దా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించిన సందర్భంగా భవానిపురం బ్యాంక్ సెంటర్ గాంధీ బొమ్మ వద్ద డివిజన్ అధ్యక్షులు పానుగుపాటి చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడుకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దావెంకన్న పాల్గొని... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి స్వచ్ఛమైన ఆవుపాలతో పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు కొండయ్య, శివాజీ, నారాయణరావు, సురేష్, గణేష్, అలివేలు, వెంకటాద్రి, వంశీ, శ్రీనివాసరావు, వెంకటేష్, శివ, ఈగల సాంబ, సురభి బాలు, అమరా గోపాలకృష్ణ, పోలమ్మ, అరుణ, నారాయణ, మల్లికార్జున, మాధవ, రమణయ్య, శీను, దుర్గమ్మ, ఆండాలు, అంజమ్మ, కోటేశ్వరి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**●రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పిలుపు**



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఈ పథకాన్ని, మహిళలు సద్వినియోగించుకోవాలని మహిళలకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో దాదాపు 90% నెరవేర్చినట్లు తెలిపారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం ద్వారా మరో హామీని నెరవేర్చారని చెప్పారు. ఈ పథకం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 2000 కోట్ల భారం పడుతున్నప్పటికీ, మహిళల ప్రయాణ సౌకర్యం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. అనంతరం స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు సర్వీసులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలి ఉచిత టికెట్టు ట్రాన్స్ జెండర్ కు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాన్ మోహన్, లోకసభ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ, పేరా బత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ, బిజెపి సీనియర్ నాయకులు పైడా భవాని ప్రసాద్, కూటమి నాయకులు, అధికారులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్

**●సీఎం చంద్రబాబు మాట ఇచ్చారంటే... అది శాసనంతో సమానం**

**●గుడివాడలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము**



గుడివాడ (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు... రాష్ట్రంలో సూపర్ సక్సెస్ అయ్యాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాట ఇచ్చారంటే అది శాసనంతో సమానమని ఆయన అన్నారు. గుడివాడ ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. గుడివాడ - విజయవాడ పల్లె వెలుగు బస్సుకు మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించగా, జెండా ఊపి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం విజయవాడ, బంటుమిల్లి, కైకలూరు బస్సు సర్వీసులలో గుర్తింపు కార్డులు పరిశీలించి ఎమ్మెల్యే రాము మహిళలకు జీరో ఫేర్ టికెట్లను అందజేశారు. జై చంద్రబాబు... థాంక్యూ సీఎం సార్ అంటూ బస్సుల్లో మహిళలు నినాదాలు చేశారు. అనంతరం గుడివాడ నూజివీడు బస్సులో ప్రయాణిస్తూ..... మహిళా ప్రయాణికుల అభిప్రాయాలను అడుగగా... ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందంటూ పలువురు మహిళలు... హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాముకు బదులిచ్చారు. నందివాడ మండలం జొన్నపాడు వద్ద బస్సు దిగిన ఎమ్మెల్యే రాముకు... స్థానిక మహిళలు స్వాగతం పలికి... ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసినా సరే... ఎంతో ధైర్యంతో సూపర్ సిక్స్ హామీలను ప్రకటించి వాటిని అమలు చేసి తీరుతానని చంద్రబాబు ధైర్యంగా ప్రకటించారన్నారు. తీరా అధికారంలోకి వచ్చి చూస్తే తాము ఊహించిన దానికంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఘోరంగా ఉందనీ... ఏ శాఖ చూసిన అగాధం మాదిరి సమస్యలు కనిపించాయన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు పథకాలన్నిటిని విజయవంతంగా అమలు చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు.

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు. వీటి ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పారు.

## అమరుల వీరుల త్యాగ ఫలితం దేశ స్వాతంత్ర్యం



గుంటూరు (చైతన్యరథం): 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...

“స్వాతంత్ర్యం అనేది కేవలం ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి మాత్రమే కాదు. ప్రజల మనసుల్లో భయం లేకుండా, అణచివేత లేకుండా స్వేచ్ఛగా జీవించే హక్కు కలిగిన సమాజమే నిజమైన స్వాతంత్ర్యం. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు నిజమైన ప్రజాస్వామ్య స్వేచ్ఛ వాతావరణాన్ని అనుభవిస్తున్నారు. గత ఏడాదిన్నర నుండి ప్రజలు ఆనందంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనతో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు.”

ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలన, సమాన న్యాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మనకు స్ఫూర్తి. వారి కలల భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి.

యువత జాతి నిర్మాణంలో ముందుండాలి. ప్రతిపౌరుడు చట్టాన్ని గౌరవిస్తూ, అభివృద్ధి మార్గంలో అడుగులు వేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, మానుకోండ శివ ప్రసాద్, ముత్తినేని రాజేష్, మువ్వా వేణు, గుట్టం ప్రసాద్, శివలీల, కరీమూన్, నాగురా, రఫీ, ఉల్లి గోపాల్, ఉప్పుతల సాంబ, ములకా సత్య వాణి, కొల్లి అనిల్, డా.ఆలీ, నజీర్, తుమ్మల నాగేశ్వరరావు, కామినేని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమర్థ, బలమైన నాయకత్వంతోనే సమగ్రాభివృద్ధి

**● 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేటలో జెండా ఆవిష్కరించిన ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): సమర్థవంతమైన, బలమైన నాయకత్వం ఉన్నప్పుడే భారతదేశంతో పాటు రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి చెందుతాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నేత్రత్వంలో, కూటమిప్రభుత్వ ఏడాది సుపరిపాలనలో రాష్ట్రం గత పాలకుల విధ్వంసం నుంచి బయపటడి సుస్థిరప్రగతి దిశగా పరుగు ప్రారంభించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పలుచోట్ల ప్రసంగించారు. తొలుత స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రత్తిపాటి, కార్యాలయ సిబ్బంది.. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 140 కోట్ల జనాభా ఒక్కతాటిపై నిలబడటమే మనదేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి బలమన్న ప్రత్తిపాటి.. పొరుగుదేశాలు ఉగ్రవాదంతో కవ్వింపుచర్యలకు పాల్పడటాన్ని కట్టడి చేయడంలో ప్రధాని మోదీ సమర్థవంతంగా పనిచేశారని ప్రత్తిపాటి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు రాష్ట్ర ఆదాయం పెంపుతో పాటు, ప్రజలకు మంచి సంక్షేమాన్ని అందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాలు.. నియంత్రత్వ.. నిరంకుశ విధానాల్లో మగ్గిపోతున్న పెత్తందారులకు మింగుడుపడటం లేదని, అటువంటి వారికి ప్రజలే తగిన బుద్ధిచెప్పాలని ప్రత్తిపాటి పరోక్షంగా వైసీపీకి చురకలంటించారు.

**చంద్రబాబు సంకల్పానికి మోదీ అండగా నిలిచారు**

పోలవరం పూర్తితో నదుల్ని అనుసంధానించాలనుకుంటున్న చంద్రబాబు సంకల్పానికి ప్రధాని మోదీ అండగా నిలవడం శు భపరిణామమన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన దిశగా సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఆలోచన కార్యరూపం దాల్చాలని, రాష్ట్రంలోని పేదలు ఆర్థికంగా ఉన్నతస్థానాలకు చేరాలన్న చంద్రబాబు కల సాకారం కావాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

**పేద, మధ్య తరగతి వర్గాలకు త్వరలోనే ఇంటిస్థలాలు...**

ఇంటిస్థలం..ఇళ్లు లేని నిరుపేదలకోసం త్వరలోనే కూటమిప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాలు అందించనుందన్న ప్రత్తిపాటి.. త్వరలోనే ఆ దిశగా పేద, మధ్యతరగతి వర్గాలకు శుభవార్త చెబుతుందన్నారు. గత పాలకుల మతలేని ఆలోచనలతో తలెత్తిన భూవివాదాలు, సర్వే సమస్యల పరిష్కారం దిశగా కూటమిప్రభుత్వం వేగంగా అడుగులేస్తోందని, గతపాలకులు చేసిన తప్పుల్ని సరిదిద్ది... ప్రజల ఆస్తులు, భూముల్ని యథాతథంగా వారికి అప్పగిస్తుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలాన్ని కాపాడుకోవాలి : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**●అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రస్థానం**



వినుకొండ (చైతన్యరథం): ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలంగా వచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నాటి మహోద్యమ స్ఫూర్తిని గుర్తుచేసే ఆగస్టు -15 వేడుకలు ఏడాది మొత్తం ప్రగతి ప్రయాణం ప్రేరణకు మూలంగా పేర్కొన్నారు. ఆ విలువల్ని కాపాడుకుంటూ అభివృద్ధి, సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూట మి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. వినుకొండలో 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు వంటి ఎంతోమంది మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని కొనియాడారు. వారి పోరాటం స్వేచ్ఛ ఇచ్చిందని, ఆ స్వేచ్ఛను కాపాడుతూ అభివృద్ధి పథంలో నడవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సీఎం చంద్రబాబు రాష్ట్రా న్ని ఆర్థిక, విద్య, ఆరోగ్య, సాంకేతిక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపేలా ముందుకెళు తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా పింఛన్లు, విద్యార్థులకు తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి పేదల ఉన్నతికి బాటలు వేశారన్నారు. గత వైసీపీ దుర్మార్గపు పాలనలో అరాచకాలు తప్ప రాజ్యాంగ విలువల్లేవని, రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారని మండిపడ్డారు. ఆ దుస్థితి మార్చుతూ స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని, ఒక్కో కుటుంబం తలసరి ఆదాయం రూ.55 లక్షలు ఉండాలనే గొప్ప సంకల్పంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలనకు బాటలు వేస్తున్నామని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపు ప్రజాస్వామ్యం సాధించిన విజయంగా అభివర్ణించారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడతామని పేర్కొన్నారు.

**వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన**

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వినుకొండలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం నుంచి శివయ్య స్థూపం సెంటర్ వరకు 1000అడుగుల భారీ జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆ ప్రదర్శనను చీఫ్ విప్ జీవీ జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ జెండా చేత పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో అధికారులు, ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని దేశభక్తిని చాటారు. దేశ నాయకుల త్యాగాలు, భారత సంస్కృతిని తెలియజేసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## రామవరప్పాడులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నిరుపేద కార్మికుల ఆకలి తీర్చేందుకు రామవరప్పాడు గ్రామంలోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం పక్కనే నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం యార్లగడ్డ టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, రామవరప్పాడు రెండుచోట్ల అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా తొలి విడతలో నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో అన్న క్యాంటీన్ మంజూర అయిందని చెప్పారు. పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో అన్న ఎన్టీ రామారావు కిలో బియ్యం రెండు రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టగా ఆ పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది పేద ప్రజలకు ప్రయోజనం కలిగిందన్నారు. పట్టణంలోని నిరుపేదలు, కూలీలు, కార్మికుల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేశారని ఇవి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

## మైనార్టీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : ఎంపీ కేశినేని శివనాథ్

**● విజయవాడ మస్జీదే కౌసర్ ప్రాంగణంలో మైనార్టీలతో కలిసి జాతీయ జెండా ఎగరవేసిన ఎంపీ**



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా వుంటుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడలోని ఆటోనగర్ మస్జీదే కౌసర్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఏకమై జరుపుకునే పండుగ అన్నారు. విజయవాడలో మసీదుల ఆధునీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ సోదరులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనటం ఎంతో ఆనందంగా వుందన్నారు. నగరంలో మసీదుల ఆధునీకరణకు కృషి చేస్తున్నామని, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇమామ్, మౌజానాలకు గౌరవ వేతనం అందిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) గుర్తుచేశారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి కట్టుబడి వుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, మస్జీదే కౌసర్ అధ్యక్షుడు షాబాజ్, కార్యదర్శి అబ్దుల్ కలాం, కోశాధికారి హబీబుల్లా ఖాన్‌లతో పాటు మైనార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి

### మంత్రి డాక్టర్ నారాయణ జాతీయ పతాకావిష్కరణ



నెల్లూరు, (చైతన్యరథం): స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లను తయారు చేశామని, దీనికనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవవందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రాష్ట్ర కాలుష్య కాలుష్య నియంత్రణ మండి చైర్మన్ పి.కృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందిస్తూ, శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి, అవినీతిరహిత సమాజాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా మన ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ల మేరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సాధించేందుకు ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను మంత్రి తన సందేశం ద్వారా ప్రజలకు వివరించారు.

**ఒంగోలులో...**

ఒంగోలు, (చైతన్యరథం): 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా యంత్రాంగం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ , జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ , షేక్ రియాజ్, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పలువురు నాయకులు, అధికారులు.





చీరాలలో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి, పాల్గొన్న ఎమ్మెల్యే

# చీరాలలో స్త్రీశక్తి పథకం ప్రారంభం

### పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ, ఎమ్మెల్యేలు

చీరాల, (చైతన్యరథం): 'స్త్రీ శక్తి'-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని చీరాల బస్టాండ్ నందు మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు బాపట్ల పార్లమెంట్ సభ్యులు ప్యానల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు మరియు తెలుగుదేశం పార్టీ బాపట్ల అధ్యక్షులు %ం% బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ గారు ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు గారు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు మరియు చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ మద్దులూరి మహేంద్రనాథ్ గారు, ఏపీఎస్ఆర్టీసీ చీరాల మేనేజర్ గారితో కలిసి ప్రారంభించారు.

**ఒంగోలులో ....**



ఒంగోలు, (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి తలపెట్టిన స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఒంగోలులో జిల్లా ఆర్టీసీ బస్టాండ్‌లో రాష్ట్ర మంత్రి డోలా, ఎంపీ మాగుంట, కలెక్టర్ గార్లతో కలిసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ ప్రక్రియను ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు.

**చిత్తూరులో...**

చిత్తూరు, (చైతన్యరథం): "స్త్రీ శక్తి" పథకాన్ని శుక్రవారం సాయంత్రం చిత్తూరు ఆర్టీసీ డిపోలో ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, కలెక్టర్ సుమిత్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన బస్సుల్లో మహిళా ప్రయాణికులతో కలిసి శ్రీ వరసిద్ది వినాయక స్వామి దేవాలయం కాణిపాకంకు పయనమయ్యారు.



# పంద్రాగస్టుకు సీఎం చంద్రబాబు వరం స్త్రీశక్తి పథకం



### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, (చైతన్యరథం): నియోజకవర్గంలో జరిగిన 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలంలోని ఆర్టీఏ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా పల్లె వెలుగు బస్సు స్టీరింగ్ పట్టి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ బస్సులను నారావారిపల్లె, అప్పలాయగుంట, బాకరాపేట మీదుగా యర్రావారిపాలెం వద్ద గల ఓ.ఎస్. గొల్లపల్లి, పాకాలకు మొత్తం 6 బస్సులుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, మహిళా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి కూడా పాల్గొన్నారు. ఆమె మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి, వారికి ఉచిత జీరో ఫేర్ టికెట్లు అందజేస్తూ ఉత్సాహాన్ని నింపారు.



# నెల్లూరులో అట్టహాసంగా స్త్రీ శక్తి పథకం ప్రారంభం

### జిల్లాలో 492 ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత ప్రయాణంతోపాటు మహిళల రక్షణ కోసం బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు , మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి, పాల్గొన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వీఆర్సీ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా ర్యాలీ కొనసాగింది. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్టీసీ ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ తదితరులు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో సరాసరిన ప్రతిరోజు 61 వేలమంది మహిళలు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ పథకం అమలు ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రిలోకేష్ నాయకత్వంలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు.నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూసామన్నారు. సంక్షేమంతో పాటు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నేతృత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులను కలిసి రాష్ట్రానికి మేలు చేసే వివిధ పథకాలను అందించవలసిందిగా కోరుతుంటారని తెలిపారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మహిళలకు పండుగ రోజన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మహిళలు హారతులు పడుతున్నారని తెలిపారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఆత్మాభిమానం కోసం స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్,జాయింట్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమిషనర్ నందన్,ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అనూరాధ, మాజీ మేయర్ భానుశ్రీ, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు



### పాల్గొన్న మంత్రి సవిత, మాజీమంత్రి రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత జాతీయ జెండా ఆవిష్కరించారు. పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అనంతరం పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను, పలు ప్రదర్శనలను తిలకించారు. పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయా శాఖల ప్రగతిపై ఎగ్జిబిషన్‌ను మంత్రి సవిత, కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీఓ సువర్ణతో కలసి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదింట విద్యా వెలుగులు నింపిన పరిటాల రవి



### స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, (చైతన్యరథం): మారుమూల ప్రాంతానికి గురుకుల పాఠశాల తీసుకొచ్చిన గొప్ప నాయకుడు పరిటాల రవి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆమె స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతర్వాత జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఒకప్పుడు ఈప్రాంతం వారు చదువుకోవాలంటూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. అలాంటి సమయంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి మంత్రి పరిటాల రవీంద్ర చొరవ తీసుకుని గురుకుల పాఠశాల వచ్చేలా చేశారన్నారు. ఎంతో మంది పేదల ఇంట విద్యా వెలుగులు పంచిన వ్యక్తి పరిటాల రవి అన్నారు. ఆ రోజు ఈ పాఠశాల తీసుకురావడం వలనే వేల మంది విద్యార్థులకు భవిష్యత్ ను ఇచ్చినట్లైందన్నారు. రామగిరి ప్రాంతానికి తాను కూడా బాలికల గురుకుల పాఠశాల తీసుకొచ్చానన్నారు. ఈరెండు పాఠశాలల అభివృద్ధికి ఎంతో మంది సహకరించారన్నారు. పిల్లలు చిన్నప్పటి నుంచి దేశ భక్తి, క్రమశిక్షణ అలవరుచుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలన్నారు.

# వీరుల త్యాగఫలాలు సద్వినియోగం కావాలి



### స్వాతంత్ర్య వేడుకల్లో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు

మడకశిర, (చైతన్యరథం): 79వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని మడకశిరలోని తన క్యాంపు కార్యాలయంలో మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యుడు, ఎమ్మెస్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటీషువారి దాస్యశృంఖలాల నుండి భరతజాతిని విడిపించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మన అభ్యున్నతితో పాటు దేశ అభ్యున్నతికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుచేసుకోవాలని, వారికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 5మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ అంటేనే మహిళా పక్షపాతి

ధర్మవరం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అంటేనే మహిళా పక్షపాతి అని స్త్రీ శక్తి పథకం ద్వారా అది మరోసారి నిరూపితమైందని, హిందూపురం ఎంపీ పార్థసారథి అన్నారు. ధర్మవరంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఎంపీ పార్థసారథితో కలిసి శ్రీరామ్ పథకాన్ని ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రారంభించారు. మహిళలు ప్రయాణించే బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆ రోజు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది తెలుగుదేశంపార్టీ అని.. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళా పక్షాన నిలబడుతున్నారన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. ధర్మవరం చేనేతలకు ఉపయోగపడే విధంగా ఉచిత విద్యుత్ తో పాటు మగ్గం నేసే ప్రతి చేనేతకు 25వేల ఆర్థిక సాయం త్వరలో అందుతుందన్నారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడికైనా ప్రయాణించవచ్చున్నారు. వైసీపీ నాయకులు విమర్శలు చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వ్యవస్థల్ని నాశనం చేసి, అప్పులు పెట్టి వెళ్లినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నారన్నారు.





పుట్టపర్తిలో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె



నందికొట్కూరులో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య



డోన్‌లో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య ప్రకాశ్‌రెడ్డి



ఆళ్లగడ్డలో స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అఖిలప్రియ



# అట్టహాసంగా స్త్రీశక్తి పథకం ప్రారంభం

అనంతపురం, (చైతన్యరథం): అర్బన్ నియోజకవర్గంలో స్త్రీ శక్తి పథకం అట్టహాసంగా ప్రారంభమయింది. మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ లతో కలిసి ఆయన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే దగ్గుపాటి, పూల నాగరాజులు మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, చైర్మన్ నాగరాజు తో కలిసి మరికొన్ని బస్సుల్లో ప్రయాణం చేశారు. మీకు స్త్రీ శక్తి పథకం గురించి తెలుసా అని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీయగా... కడపోళ్లం సార్ మాకెందుకు తెలియదు అంటూ ఆమె సమాధానం ఇచ్చారు.

**కడపలో....**

కడప, (చైతన్యరథం): నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో స్త్రీశక్తి పథకాన్ని ఘనంగా ప్రారంభమయింది. మంత్రి ఫరూఖ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్టీసీ డిపో యాజమాన్యం అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# సమున్నత శక్తిగా ఎదుగుతున్న భారత్

## యువత కోసం రూ. లక్ష కోట్లతో కొత్త పథకం, ఎర్రకోట వేదికగా ప్రధాని ప్రసంగం



దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు.

ఒకప్పుడు తిండిగింజల కోసం.. "అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు.

ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అన్న ఆయన.. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయమన్నారు. ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయజెండా ఎగురవేసిన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని అన్నారు.

### ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం

"ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్ దేశం ఆగ్రహంతో రగిలిపోయింది. దానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టి శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టాం. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నా. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. వాటిని భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. వాటిపై సంపూర్ణాధికారం భారత్, భారత రైతులది మాత్రమే. ఆ ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు" అని ఎర్రకోట వేదికగా పాకిస్థాన్కు ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

### త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు

"స్వయం సమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్ప మార్కెట్ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు.

### జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు

"అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళిలోపు వస్తాయి. సామాన్యులకు కొత్త జీఎస్టీ సంస్కరణలు దీపావళి కానుకగా ఇస్తాం. సామాన్యులపై భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

# కశ్మీర్ కొండల్లో పెనువిషాదం

## మేఘవిస్ఫోటనంతో పెరుగుతున్న మృతుల సంఖ్య , శిథిలాల్లో చిక్కుకున్న 1300 మంది యాత్రికులు



జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుందని, మరో 100 మందికి గాయాలయ్యాయని సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఓ భాజపా నేత తెలిపిన వివరాల ప్రకారం... ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1300 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కెల్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్లో నిమగ్నమయింది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా ముచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మఖ్తల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు.

# మరణశిక్ష వాయిదా

## యెమెన్‌లో నర్స్ నిమిషప్రియకు తాత్కాలిక ఉపశమనం

యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు తక్షణ మరణముప్పు లేదని ఆమె తరపు న్యాయవాద బృందం గురువారం సుప్రీం కోర్టుకు తెలియజేసింది. నిమిషను రక్షించడానికి కేంద్రం దౌత్య మార్గాలను ఉపయోగించేలా ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను త్యున్నత న్యాయస్థానం విచారిస్తోంది. ఈ క్రమంలో తమ పిటిషన న్ను వాయిదా వేయాలని జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనాన్ని నిమిష తరపు న్యాయవాద బృందం అభ్యర్థించింది. "చర్చలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతానికి ఆమెకు మరణముప్పు లేదు. నాలుగు వారాలు ఈ విషయంపై విచారణను వాయిదా వేయండి. అప్పటిలోపు అంతా సర్దుకుంటుందని భావిస్తున్నాం" అని న్యాయవాద బృందం వివరించింది. ఈ మేరకు 8 వారాల తర్వాత ఈ విషయంపై విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

# భాజపాలో చేరిన నటి కస్తూరి

సినీనటి కస్తూరి భాజపాలో చేరారు. భాజపా తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సమక్షంలో ఆమె కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కస్తూరితో పాటు నామిస్ సౌత్ క్వీన్ ఇండియా అధ్యక్షురాలు, నమిత మారిముత్తులను ఆయన



భాజపాలోకి సాదరంగా ఆహ్వానించారు. సామాజిక కార్యకర్త, సినీ నటి కస్తూరి, నమితా మారిముత్తు నేటి నుంచి అధికారింగా తమ రాజకీయ ప్రయాణంలో చేరడం స్వాగతించదగిన పరిణామమని నైనార్ నాగేంద్రన్ తెలిపారు. కస్తూరి మోడల్‌గానే కాకుండా తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ భాషల్లోని పలు సినిమాల్లోలోనూ తనదైన నటనతో మంచి గుర్తింపు పొందారు. అంతేకాకుండా, పలు సీరియళ్లలో ప్రధాన పాత్రల్లో నటించి బుల్లితెర ప్రేక్షకులకూ దగ్గరయ్యారు.

# ప్రత్యేక ఆకర్షణగా బూటాన్ కారు

ఎర్రకోట వేదికగా జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఓ పాత కారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ కారు విషయాలు తెలుసుకునేందుకు నెటిజన్లు సామాజిక



మాధ్యమాల్లో శోధిస్తున్నారు. రెండు దేశాల మధ్య స్నేహబంధానికి గుర్తుగా ఉన్న ఈ కారు విశేషాల్లో..ఈ జీప్ వేగనీర్ 1965లో అప్పటి భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణకు.. భూటాన్ రాజు బహుమతిగా ఇచ్చారు. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య స్నేహానికి గుర్తుగా ఉన్న ఈ కారు, భారత్‌కు అత్యంత విలువైన కానుకల్లో ఒకటిగా నిలిచింది. 2000లో దీన్ని అధికారికంగా సైన్యానికి అప్పగించారు. అప్పటినుంచి ఇది న్యూఢిల్లీలోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్‌లో ఉంటోంది. ప్రస్తుతం జనరల్ ఆఫీస్ కమాండింగ్ (జీఓసీ)కు ఈ కారు సేవలందిస్తోంది. ఏటా ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో ఇది పాల్గొంటుంది. అత్యాధునిక వాహనాల మధ్య, ఇది ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. బలమైన దౌత్య సంబంధాల వారధిగా నిలుస్తుంది. 1902-1991 మధ్యలో ఈ జీప్ వేగనీర్లను తయారుచేశారు. అప్పట్లో దీన్ని స్టేషన్ వాగన్'గా పిలిచేవారు.

# ఆ కోర్సులను నిలిపేయండి

## యూజీసీ ఆదేశాలు



ఉన్నత విద్యా సంస్థలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరోగ్య సంరక్షణ, నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ యాక్ట్, 2021 కిందికి వచ్చే కోర్సులను ఓపెన్, ఆన్లైన్, డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో బోధించడం నిలిపివేయాలని ఆదేశించింది. కాలేజీలు, యూనివర్సిటీలు ఆయా పద్ధతుల ద్వారా కోర్సుల్లో అడ్మిషన్లు ఇవ్వొద్దని స్పష్టం చేసింది. జులై-ఆగస్టు 2025 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులపై నిషేధం వర్తిస్తుందని పేర్కొంది. సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ సైన్స్, బయో టెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటెటిక్స్ సహా ఆరోగ్య సంరక్షణ కోర్సులన్నింటిపై నిషేధం విధించినట్లు యూజీసీ తెలిపింది. 24వ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో వర్కింగ్ గ్రూప్ సిఫార్సుల మేరకు జులై 23న జరిగిన యూజీసీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. తాజాగా దీనిపై ప్రకటన విడుదల చేశారు.

చైతన్యరథం





# భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాలనుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవులనుంచి సందేశాలందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. "తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరపున శుభాకాంక్షలు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్ మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవి. ఇరుదేశాలు మరింత శక్తిమంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నాయి" అంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. "భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ సామాజిక-ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాలలో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోంది. ప్రపంచ వేదికపై తగిన గౌరవాన్ని పొందుతోంది. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం.

మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం" అంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. "భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాం" అంటూ ఇజ్రాయెల్ ఎంబసీ పోస్టు చేశారు. "భారత ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ మాల్దీవులకు ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుంది. ఇరుదేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నా"మంటూ మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు పేర్కొన్నారు. "భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరుదేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయి. మరిన్ని దౌత్య సంబంధాల కోసం ఎదురు చూస్తున్నా"మంటూ సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగుతోందని, న్యూఢిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుంటున్నామని ప్రకటించారు.

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేలమంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించడం తెలిసిందే.

ఇదిలావుంటే, ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఆస్ట్రేలియాలోని కాన్సులేట్ కార్యాలయంలోనూ వేడుకల నిర్వహణకు సిద్ధం కాగా.. అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేందుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా.. కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. అనంతరం తమ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీవల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాసిన సంగతి తెలిసిందే. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..? అని రాశారు. అంతకుముందు కూడా కొందరు దుండగులు ఓ భారతీయ విద్యార్థిపై దాడి చేసి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు.

# ఆరు యుద్ధాలు ఆపాను

**- భారత్ -పాక్‌లు అణు యుద్ధం వరకూ వెళ్లాయి**

**- చాలా గర్వంగా ఉందని ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్**



రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్.. కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా పలు సంక్షోభాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించానని మరోసారి ప్రకటించుకున్నారు. భారత్- పాకిస్థాన్ల మధ్య ఘర్షణకు సంబంధించి మరోసారి అదే మాట మాట్లాడిన ఆయన.. ఆ రెండు దేశాలు అణుయుద్ధం వరకు వెళ్లాయన్నారు. ఆ సమయంలో 6-7 విమానాలు నేల కూలాయన్న ట్రంప్.. రెండు దేశాల ఘర్షణను తామే పరిష్కరించినట్టు చెప్పుకున్నారు. ఇలా గత ఆరు నెలల్లో ఆరు యుద్ధాలను ఆపానంటూ వైట్‌హౌస్‌లో వెల్లడించారు. "గత ఆరు నెలల వ్యవధిలో ఆరు యుద్ధాలను ఆపాను. అందుకు నేను చాలా గర్వపడుతున్నా. భారత్- పాక్ విమానాలు గగనతలంలోకి దూసుకెళ్లాయి. 6నుంచి 7 విమానాలు నేలకూలాయి. అలా ఆ రెండు దేశాలు అణు యుద్ధానికి సిద్ధమవగా.. వాటిని మేమే పరిష్కరించాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన భారత్.. తమ నిర్ణయంలో ఎటువంటి విదేశీ జోక్యం లేదని ఇప్పటికి అనేకసార్లు స్పష్టంచేసింది. ఈ అంశంపై లోక్‌సభలో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై దాడులను ఆపాలని తమకు ఏ దేశం చెప్పలేదని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసుకున్న తర్వాతే ఆపరేషన్‌కు విరామం ఇచ్చామని ప్రకటించడం తెలిసిందే.

పుతిన్‌తో భేటీపై ఉత్కంఠ..

ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధానికి ముగింపు కోసం ప్రయత్నిస్తున్న ట్రంప్.. ఆగస్టు 15న పుతిన్ భేటీకి సిద్ధమయ్యారు. అలాస్కాలో వీరిద్దరూ సమావేశం కానున్నారు. యాంకరేజ్‌లోని ఎల్మెండోర్ఫ్-రిచర్డ్సన్ బేస్‌లో ఈ సమావేశం జరగనున్నట్టు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా పని చేసినప్పుడు పుతిన్‌తో ఆరుసార్లు భేటీ కాగా.. రెండోసారి పదవి చేపట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడితో ఇదే తొలి సమావేశం.

# యుద్ధం ఆగితేనే వ్యాపారం

## అమెరికా -రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్య



మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీకానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపేవరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు.. "సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్టు తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటుంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా" అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కోనుంచి మగడాన్‌కు 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడినుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. టైమ్ జోన్‌వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్- పుతిన్ భేటీపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మరోసారి స్పందించారు. "ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం" అని జెలెన్స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

# ప్రిన్సెస్ భా.. మూడేళ్లుగా ఆస్పత్రిలోనే..!



థాయిలాండ్ యువరాణి బజ్రకిటియభా మూడేళ్ల కిందట ఒక్కసారిగా కుప్పకూలి అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఆస్పత్రిలో చేర్చగా.. ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. అసలు ఆమెకు ఏమైందో ఎవరికీ తెలియదు. తాజాగా యువరాణి ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వర్గాలు, రాయల్ ప్యాలెస్ ప్రకటన విడుదల చేశాయి. ఆమె ఊపిరితిత్తులు, కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, వాటిని వైద్య పరికరాల సాయంతో పనిచేసేలా చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించగా బజ్రకిటియబా రక్తంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్టు తేలిందన్నారు. చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారు. డిసెంబర్ 2022లో పెంపుడు శునకాలకు శిక్షణ ఇస్తోన్న సమయంలో బజ్రకిటియబా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. మొదట గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు భావించారు. బ్యాంకాక్‌లోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ సమయంలో ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు థాయ్ రాయల్ ప్యాలెస్ ప్రకటన విడుదల చేసింది. మూడేళ్ల తర్వాత మళ్లీ హెల్త్ బులెటిన్ బయటకొచ్చింది. 'ప్రిన్సెస్ భా'గా పేరొందిన బజ్రకిటియభా.. థాయిలాండ్ రాజు మహా వజిరలాంగ్కార్‌కు మొదటి భార్య సోమ్సావాలి కుమార్తె. బ్రిటన్, అమెరికాలో విద్యనభ్యసించారు. ఐక్యరాజ్యసమితితో కలిసి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. జైళ్లలో ఉండే మహిళల ఆరోగ్యం, చికిత్స కోసం ఎంతో కృషి చేశారు. ఆమెకు తన తండ్రి అంటే ప్రాణం. అనారోగ్యానికి గురయ్యే ఏడాది ముందే ఆమె తన తండ్రికి బాడీగార్డ్ కమాండ్‌గా నియమితులయ్యారు.

# తగ్గిన ద.కొ సైనిక శక్తి

## జనాభా సంక్షోభ ప్రమాదంలో దేశం



దక్షిణ కొరియా సైనిక శక్తి గత ఆరేళ్లలో 20శాతం తగ్గినట్టు అక్కడి రక్షణశాఖ తాజా నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యంత తక్కువ జననాల రేటువున్న దేశంలో సైనిక సేవల కోసం నమోదు చేసుకుంటున్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోందని తెలిపింది. సైనిక సేవలందించే వారి సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టడం అధికారుల సంఖ్యలోనూ తగ్గుదలకు కారణమవుతోందని రక్షణశాఖ వెల్లడించింది. తద్వారా కార్యకలాపాల నిర్వహణ ఇబ్బందిగా మారినట్టు అభిప్రాయపడింది. దక్షిణ కొరియా సైన్యంలో చేరేందుకు కనీస వయసు 20ఏళ్లు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో ఈ వయసున్న వారి సంఖ్య 2019-25 మధ్య కాలంలోనే 30శాతం తగ్గినట్టు అంచనా. 2000 మొదట్లో సైన్యం సంఖ్య 6.9 లక్షలుండగా ప్రస్తుతం అది 4.5 లక్షలకు తగ్గింది. గడిచిన ఆరేళ్లలోనే సైన్యంలో 20శాతం (దాదాపు 1.3లక్షలు) క్షీణత కనిపించింది. 2019లో ఈ సంఖ్య 5.63లక్షలుగా ఉంది. అదే ఉత్తర కొరియాకు మాత్రం భారీ సైనిక శక్తి ఉంది. రక్షణశాఖ వివరాల ప్రకారం.. 2022లో కిమ్ దాదాపు 12 లక్షల సైన్యాన్ని కలిగి ఉన్నట్టు అంచనా. ఈ నేపథ్యంలో సైనిక సామర్థ్యాలను పెంచుకోవడంతోపాటు అమెరికాతో కలిసి పనిచేస్తున్న దక్షిణ కొరియా.. ఏటా భారీ స్థాయిలో (2025లో 33 బిలియన్ పౌండ్లు) కేటాయింపులు చేస్తోంది. మరోవైపు ప్రపంచంలో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతున్న దేశాల్లో దక్షిణ కొరియా ఒకటి. 2024లో ఇక్కడ జననాల రేటు 0.75శాతంగా ఉంది. 2020లో 5.1 కోట్ల జనాభా ఉండగా, 2072నాటికి 3.6 కోట్లకు పడిపోనున్నట్లు అంచనా.

# సచిన్ వల్లే వరల్డ్ కప్ కల నేరవేరింది..




సచిన్ టెండూల్కర్ వల్లనే తన వరల్డ్ కప్ నెరవేరిందని మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. ఓపెనర్‌గా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే వీరేంద్ర సెహ్వాగ్ కూడా గతంలో తన కెరీర్లో ఫామ్ కోల్పోయి ఇబ్బందిపడ్డాడు. వన్డే ప్రపంచకప్ 2011 జట్టులో సభ్యుడైన అతడు.. అంతకు మూడేళ్లముందే 50 ఓవర్ల క్రికెట్ ఫార్మాట్ నుంచి వీడ్కోలు పలకాలని నిర్ణయం తీసుకున్నాడట. కానీ, క్రికెట్ దిగ్గజం, సహచర క్రికెటర్ సచిన్ సలహాతోనే ఆగిపోయినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో సెహ్వాగ్ వెల్లడించాడు. లేకపోతే వరల్డ్ కప్ కల నెరవేరకుండానే మిగిలిపోయేదని వ్యాఖ్యానించాడు. 2007-2008లో ఆస్ట్రేలియా, శ్రీలంకతో జరిగిన ట్రై సిరీస్‌లో తొలి మూడు మ్యాచులు ఆడా. ఆ తర్వాత అప్పటి కెప్టెన్ ఎంఎస్ ధోనీ తుది జట్టులో నాకు అవకాశం ఇవ్వలేదు. ఫైనల్ టీమ్ లో లేకపోతే ఇక వన్డేలు ఆడటం అనవసరమని భావించా. ఇదే విషయాన్ని సచిన్ దృష్టికి తీసుకెళ్లా. నేను వన్డేల నుంచి రిటైర్ కావాలని అనుకుంటున్నానని చెప్పా. అప్పుడు సచిన్ స్పందిస్తూ.. వద్దు. నేను కూడా 1999-2000 సీజన్లో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నా. క్రికెట్‌ను వదిలేద్దామని భావించా. కానీ, ఆ దశ రావడం, వెళ్లిపోవడం జరిగిపోయాయి. ఇప్పుడు నువ్వు కూడా ఇదే ఫేజ్‌లో ఉన్నావు. అది కూడా వెళ్లిపోతుంది. ఎప్పుడు కూడా భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోకూడదు. మరో ఒకటి లేదా రెండు సిరీసులు వేచి చూడు. అప్పుడు ఓ నిర్ణయం తీసుకో.. అని సూచించాడు. ఆ తర్వాత నా ఫామ్‌పై దృష్టిపెట్టా. వరల్డ్ కప్‌లో ఆడే అవకాశం దక్కించుకున్నా అని సెహ్వాగ్ గుర్తుచేశాడు. ధోనీ నాయకత్వంలోని వన్డే ప్రపంచ కప్ 2011లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ జట్టులో సెహ్వాగ్ కూడా సభ్యుడు. వన్డే కెరీర్లో సెహ్వాగ్ 251 మ్యాచుల్లో 8,273 పరుగులు చేశాడు. ఇందులో 15 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**మా అబ్బాయికి అదే చెప్పా**

2023 విజయ్ మర్చంట్ ట్రోఫీ స్క్వాడ్‌లో సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్‌కు చోటు దక్కింది. స్టార్ బ్యాటర్ కుమారుడిగా క్రికెట్లోకి అడుగుపెట్టిన ఆర్యవీర్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. ఆ ఒత్తిడిని తట్టుకొనేందుకు ఆర్యకు సూచనలు ఇచ్చినట్లు సెహ్వాగ్ తెలిపాడు. క్రికెట్లో ఒత్తిడి అనేది సహజం. అయితే, దానిని ఎప్పుడూ మైండ్‌లోకి తీసుకోవద్దని ఆర్యకు చెప్పా. రంజీ ట్రోఫీ అయినా.. టీమ్ ఇండియాకు ఆడేటప్పుడైనా ఇదే వర్తిస్తుందని సెహ్వాగ్ వెల్లడించాడు.

## భారత రైజింగ్ స్టార్ శుభ్‌మన్



శుభ్‌మన్ గిల్‌ను భారత క్రికెట్‌లో రైజింగ్ స్టార్‌గా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి అభివర్ణించాడు. భారత టెస్టు జట్టు సారథి శుభ్‌మన్ గిల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో ఏకంగా 750ం పరుగులు చేసి అదరగొట్టాడు. కేవలం పాతికేళ్ల వయసులోనే జట్టు పగ్గాలను చేపట్టిన గిల్ క్లిష్టమైన తొలి సిరీస్‌ను డ్రాగా ముగించాడు. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది జులై అవార్డును సొంతం చేసుకోవడం గమనార్హం. ఇప్పుడు మిగతా రెండు.. వన్ డే, టీ 20 ఫార్మాట్ల నాయకత్వ పగ్గాలను కూడా అతడికే అప్పగించాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఈ క్రమంలో భారత రైజింగ్ స్టార్‌గా గిల్‌ను అభివర్ణిస్తూ మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడున్న యువ క్రికెటర్లంతా అద్భుతంగా ఆడుతున్నారు. అయితే, రైజింగ్ స్టార్ ఎవరు అని అడిగితే మాత్రం శుభ్‌మన్ గిల్ అని చెబుతా. అతడు సుదీర్ఘకాలం ఇలాగే ఆడగలడని అనుకుంటున్నా. ఇంగ్లాండ్ తో సిరీస్‌లో గిల్ ఆటను చూశాం. ఇప్పుడు అతడి వయసు కేవలం 25 ఏళ్లే. చాలా భవిష్యత్తు ఉంది. ఇప్పుడున్న అనుభవంతో ఇలాగే కొనసాగితే తిరుగుండదు. అతడు బ్యాటింగ్ చేసే తీరు చూస్తే అర్థమవుతుంది. అలవోకగా బంతిని ఆడేస్తున్నాడు. భారీ ఇన్నింగ్స్‌లు ఆడే సత్తా అతడికి ఉందని రవిశాస్త్రి వెల్లడించాడు.

**కోహ్లి అత్యుత్తమం..**

బ్యాటర్‌గా విరాట్ కోహ్లి అద్భుతాలు చేశాడు. అలాగే సారథిగానూ టీమ్ ఇండియాను ఉన్నతస్థాయికి తీసుకెళ్లాడు. టీమిండియా ఐదేళ్లపాటు వరల్డ్ నంబర్ 1 జట్టుగా ఉందంటే కోహ్లి పట్టుదలే కారణం. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ లో అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నేను గుర్తించిన అద్భుత సారథుల్లో అతడు ఒకడు. కోహ్లితో కలిసి జట్టును నడిపించే అవకాశం వచ్చింది. ఎంఎస్ ధోనీ తర్వాత టీమ్ ఇండియాను ముందుకుతీసుకెళ్లడంలో కోహ్లిదే కీలక పాత్ర. బ్యాటర్‌గానూ ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తాడు. ఐసీసీ టోర్నీల్లో విజేతగా నిలవనంత మాత్రాన బాధ పడక్కర్లేదు. ఇక్కడ అదృష్టం కూడా కలిసి రావాల్సిన అవసరం ఉందని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు. కోహ్లి నాయకత్వంలో టీమిండియా ఉన్నతస్థాయికి దూసుకెళ్లినా.. ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా గెలవలేకపోవడం అతడి సారథ్య కెరీర్లో పెద్ద లోటు.

## ఒలింపిక్స్‌లో ఆడాలనుంది..



అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లో జరిగే 2028 ఒలింపిక్స్‌లో పాల్గొనే ఆస్ట్రేలియా టీ20 జట్టులో తాను చోటు దక్కించుకోవడం చాలా కష్టమని స్టీవ్ స్మిత్ అన్నాడు. కానీ, ప్రయత్నిస్తానని తెలిపాడు. దాదాపు 128 సంవత్సరాల తర్వాత తిరిగి ఒలింపిక్స్‌లో క్రికెట్ స్థానం సంపాదించుకోనుంది. ఒలింపిక్స్‌లో చివరిసారి 1900లో క్రికెట్ మ్యాచ్ జరిగింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే అప్పుడు పోటీ పడ్డాయి. తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు లాస్‌ఏంజెలెస్ వేదికగా టీ20 ఫార్మాట్లో క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఆ సమయానికి స్మిత్ వయసు 39 సంవత్సరాలకు చేరుకుంటుంది. దీనిపై ఒక పాడ్‌కాస్ట్‌లో స్మిత్ మాట్లాడుతూ 2028 ఒలింపిక్స్ జట్టులో నాకు స్థానం సంపాదించుకోవాలనుంది.. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ టీ20 జట్టు అద్భుతంగా ఆడుతోంది. ఈ నేపథ్యంలో నాకు స్థానం దక్కడం అంత తేలిక కాదు. అయినా నేను ప్రయత్నిస్తూనే ఉంటా. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు అన్నాడు. ఈ సందర్భంగా స్మిత్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. నేను పిల్లాడిగా ఉన్నప్పటి నుంచి చాలా ఒలింపిక్స్ చూశాను. ఆస్ట్రేలియన్ అథ్లెట్లు పోటీ పడుతుంటే వీక్షించడం నాకు బాగా నచ్చేది. క్రికెట్ కూడా ఒలింపిక్స్‌లో భాగం కానుందని తెలిసి.. నేను చాలా ఆనందించానన్నాడు. అలాగే వరల్డ్ కప్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్, యాషెస్ సిరీస్‌లో తన ప్రాతినిధ్యం గురించి స్టీవ్ స్మిత్ మాట్లాడాడు. నేను చాలా వరల్డ్ కప్‌లు ఆడాను. అలాగే యాషెస్, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీల్లో పాల్గొన్నా. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశం తరఫున ఆడటం బాగుంటుంది. ఒలింపిక్స్ అనేది అన్నిటినీ మించిన అవకాశం. దానిలో భాగం కావాలని నాకూ ఉంది. అయినా దానికి ఇంకా చాలా సమయం ఉంది. ఏం జరుగుతుందో చూద్దామని స్మిత్ అన్నాడు.

కొన్ని నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమ్ ఇండియాతో జరిగిన మ్యాచ్లో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో స్టీవ్ స్మిత్ వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు టెస్ట్, టీ 20 ఫార్మాట్లో మాత్రమే కొనసాగుతున్నాడు. చివరిసారిగా ఆస్ట్రేలియా తరఫున ఫిబ్రవరి 2024లో టీ20 మ్యాచ్‌లో ఆడాడు. 2026లో భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ టోర్నీలో పాల్గొనే ఆస్ట్రేలియా జట్టులో స్మిత్‌కు చోటు దక్కుతుందో.. లేదో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి ఉంది.

## కోహ్లి, రోహిత్ వన్‌డే జట్టులో ఉండాలి



టీ 20లు, టెస్ట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన ఇద్దరు స్టార్ క్రికెటర్ల వన్ డే కెరీర్‌పై సందిగ్ధత వీడటం లేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డేల భవితవ్యంపై ఎటూ తేలడం లేదు. వారిని జట్టులో కొనసాగిస్తారా.. లేదా అనేది బీసీసీఐ స్పష్టత ఇవ్వడం లేదు. స్టార్లను పక్కన పెట్టేందుకే బీసీసీఐ మొగ్గు చూపిస్తుందనే వాదనలూ ఉన్నాయి. అయితే వారిద్దరూ వచ్చే వన్డే ప్రపంచకప్‌లో ఆడి అప్పుడు రిటైర్‌మెంట్ తీసుకుంటారని అభిమానులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిద్దరూ వన్డేల్లో కొనసాగినంత కాలం ఆడించాలని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా అభిప్రాయపడ్డాడు. అప్పుడే భారత జట్టు వన్డే సెటప్‌లో కుదురుకోవడానికి కుర్రాళ్లకు కాస్త సమయం లభిస్తుందని పేర్కొన్నాడు. రోహిత్, విరాట్ కోహ్లి అనుభవం జట్టుకు చాలా ముఖ్యం. జూనియర్లతో కలిసి సీనియర్లు తమ అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉంది. శుభ్‌మన్ గిల్ అద్భుతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అతడికి విరాట్, రోహిత్ వంటి ప్లేయర్ల మద్దతు అవసరం. వారిద్దరూ ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించారు. వరల్డ్ కప్‌లను సొంతం చేసుకున్న జట్టులో సభ్యులు. విరాట్ ఇటీవలే ఐపీఎల్ టైటిల్‌నూ దక్కించుకున్నాడు. అందుకే, ఇలాంటి క్రికెటర్లు డ్రెస్సింగ్ రూంలో కొత్త కుర్రాళ్లతో కలిసి ఉంటే మంచిదని రైనా అన్నాడు.

**సిరాజ్ ఉండాల్సిందే..**

మహ్మద్ సిరాజ్ అన్ని ఫార్మాట్లలో ఆడగలిగే సత్తా ఉన్న క్రికెటర్. అందుకే, మూడు ఫార్మాట్లలోనూ సిరాజ్‌కు చోటు ఇవ్వాలి. టెస్టుల్లోనే కాకుండా.. పరిమిత ఓవర్ల క్రికెట్లోనూ ఆడించాలి. ఇటీవల జరిగిన టెస్టు సిరీస్లో ఏకంగా 187 ఓవర్లు వేశాడు. ఏమాత్రం ఇబ్బందిపడకుండా అన్ని టెస్టులూ ఆడేశాడని రైనా వ్యాఖ్యానించాడు.


## గంభీర్ ఎంతో ప్రోత్సహించాడు..



ఇంగ్లాండ్ టూర్ సందర్భంగా టీమ్ ఇండియా ప్రధాన కోచ్.. గౌతమ్ గంభీర్ తమకు చక్కని ప్రోత్సాహం అందించాడని బ్యాటర్ కరుణ్ నాయర్ వివరించాడు. టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమిండియా అయిదు టెస్టు మ్యాచుల్లో తలపడ్డాయి. ఈ సిరీస్‌ను ఇరు జట్లూ 2-2తో సమం చేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి స్వల్ప వ్యవధిలోనే ఒకరి తర్వాత మరొకరు టెస్ట్ క్రికెట్‌కు తమ రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత.. శుభ్‌మన్ గిల్ జట్టు సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. అంతకుముందు టీమిండియా స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3-0 తేడాతో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. అలాగే, ఆస్ట్రేలియాలో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో 1-3 తేడాతో పరాజయం పాలైంది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో టీమ్ ఇండియా ఇంగ్లాండ్ టూర్‌లో టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. ఈ సిరీస్‌పై కరుణ్ నాయర్ మాట్లాడుతూ.. ఈ టూర్‌లో జట్టుగా ఆడి విజయం సాధించడమే మా లక్ష్యం...టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మొదటి రోజు నుంచే మాకు చాలా ప్రోత్సాహాన్నిస్తూ, మద్దతుగా నిలిచాడు.. ఇదే నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ సిరీస్‌లో రాణించడానికి ఇదే నాకు తోడ్పడిందని అన్నాడు..

దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత టీమ్ ఇండియాలోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్ ఈ సిరీస్‌లో నాలుగు మ్యాచుల్లో ఆడాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 25.62 యావరేజ్, 52.56 స్ట్రయిక్ రేట్‌తో 205 పరుగులు చేశాడు. ఇందులో కేవలం ఒక హాఫ్ సెంచరీ మాత్రమే ఉంది. ఓవల్ వేదికగా జరిగిన అయిదో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 109 బంతులు ఎదుర్కొని, ఎనిమిది ఫోర్లతో.. 57 పరుగులు చేశాడు. ఈ స్కోరే.. అతడికి ఈ సిరీస్‌లో వ్యక్తిగత అత్యధికం కావడం గమనార్హం. అంతకు ముందు దేశవాళీల్లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించినప్పటికీ, ఇంగ్లాండ్ టూర్‌లో మాత్రం చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. తనకు లభించిన ప్రారంభాలను పెద్ద స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యాడు.

# రికార్డుల కూలీ!



రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన 'కూలీ' సినిమా రికార్డు నెలకొల్పింది. విడుదల రోజు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ మూవీగా నిలిచింది. బాక్సాఫీసు ముందుకు గురువారం వచ్చిన సినిమా రూ.151 కోట్లు (గ్రాస్) కలెక్ట్ చేసింది. నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సోషల్ మీడియా వేదికగా వివరాలు వెల్లడించింది. ఫస్ట్ డే అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ్ సినిమాగా ఇప్పటి వరకూ 'లియో' ఉంది. తొలి రోజు దాదాపు రూ.140 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఈ రెండు చిత్రాలను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 'లియో' తర్వాత 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (రూ.100 కోట్లు), '2.0' (రూ.100 కోట్లు) ఉన్నాయి. లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్సీయూ)తో ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్న లోకేశ్.. రజనీకాంత్‌తో 'కూలీ'ని ప్రకటించిన క్షణం నుంచే ఆసక్తి నెలకొంది. నాన్ ఎల్సీయూ మూవీగా రూపొందిన చిత్రంలో నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్‌ఖాన్ తదితరులు యాక్ట్ చేయడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఆ ప్రభావం అడ్వాన్స్ బుకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. ఓవర్సీస్‌లో ప్రీ బుకింగ్స్ అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ మూవీగానూ రికార్డు నెలకొల్పింది.

# ఓటీటీకి వచ్చేసిన సార్ మేడమ్



విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. తెలుగులో 'సార్ మేడమ్' పేరిట విడుదలైంది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు.

కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపులోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్దవాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య –రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా? అన్నది చిత్ర కథ.

# ఇదేం.. మీ ఇల్లు కాదు



ఫొటోలు తీసుకోవాలన్న అత్యుత్సాహం ఒక్కోసారి మితిమీరి.. సెలబ్రిటీల ఆగ్రహానికి దారితీస్తుంది. తాజాగా బాలీవుడ్ నటి అలియాభట్ ఫొటోగ్రాఫర్లపై అసహనానికి గురయ్యారు. తన ఇంటి ఆవరణలోకి వచ్చిన వారిని దయచేసి బయటకు వెళ్లండంటూ విజ్ఞప్తి చేశారు. గురువారం పికిల్ బాల్ గేమ్ ఆడి ఇంటికి వచ్చిన అలియా అక్కడ ఫొటోగ్రాఫర్లను చూసి తీవ్ర అసహనానికి గురయ్యారు. వారంతా ఆమె ఇంటి ఆవరణలోకి ప్రవేశించి ఫొటోలు తీయడాన్ని గమనించిన ఆలియా 'లోపలికి రాకండి.. ఇదేం మీ ఇల్లు కాదు. దయచేసి బయటకు వెళ్లండి' అని కోరారు. ఈ వీడియోపై నెటిజన్లు కూడా ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అనుమతి లేకుండా ఫొటోలు తీసే అధికారం లేదని ఒకరు కామెంట్ చేయగా.. మితిమీరిన స్వేచ్ఛ ఎప్పటికైనా ప్రమాదమేనని మరో యూజర్ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇక సినిమాల విషయానికొస్తే.. అలియా తాజాగా 'వార్ 2'లో కనిపించి సర్‌ప్రైజ్ చేశారు. బాబీదేవోల్‌తో కలిసి ఓ సన్నివేశంలో తళుక్కున మెరిశారు. అలాగే 'ఆల్ఫా'లో నటిస్తున్నారు. ఇది శివ్ రావేల్ దర్శకత్వంలో రానుంది. 'వార్ 2', 'ఆల్ఫా' రెండూ యశ్రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగమేనన్న విషయం తెలిసిందే.

# అవి.. అజ్ఞానపు వ్యాఖ్యలే!



గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వైరలవుతోన్న పాత వీడియోపై మృణాల్ ఠాకూర్ ఎట్టకేలకు స్పందించారు. ఆ వీడియోలో బిపాసా బసును ఉద్దేశించి తాను చేసిన కామెంట్స్ విమర్శలకు దారితీయడంతో తాజాగా పోస్ట్ పెట్టారు. తాను టీనేజ్‌లో ఉన్నప్పుడు ఆ కామెంట్స్ చేసినట్టు తెలిపారు. "19 ఏళ్ల వయసులో తెలివి తక్కువగా మాట్లాడాను. అందంపై సరదాగా చేసిన వ్యాఖ్యలు. అవి ఇంతమందిని బాధిస్తాయని నాకు అప్పుడు అర్థం కాలేదు. అలా మాట్లాడినందుకు తీవ్రంగా చింతిస్తున్నాను. ఎవరినీ అవమానించాలని అలా మాట్లాడలేదు. అది ఎన్నో ఏళ్ల క్రితం సరదాగా సాగిన ఓ ఇంటర్వ్యూ. ఇంతదూరం వస్తుందని అనుకోలేదు. నేను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని ఇప్పుడు అనుకుంటున్నాను. ఏళ్లు గడిచేకొద్దీ అందానికి అసలైన నిర్వచనం నాకు అర్థమైంది. అది ఎంతో విలువైనది. మనసుతో చూస్తే ప్రతి దానిలోనూ సౌందర్యం ఉంటుంది" అని ఇన్‌స్టాలో రాసుకొచ్చారు.. అసలేం జరిగిందంటే.. గతంలో ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను బిపాసా బసు కంటే చాలా అందంగా ఉంటానన్నారు. ఆమె కండలు తిరిగిన పురుషుడిలా కనిపిస్తారనీ కామెంట్ చేశారు. ఆమెతో పోలిస్తే తాను ఎన్నో రెట్లు అందగత్తెనని కామెంట్ చేశారు. ఇది వైరల్ కావడంతో పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు మృణాల్ మాటలను తప్పుపట్టారు. బిపాసా కూడా పరోక్షంగా ఆమెకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మహిళలంతా ఎంతో బలంగా, దృఢంగా ఉండాలని సూచించారు. అప్పుడే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అమ్మాయిలు శారీరకంగా బలంగా కనిపించకూడదు అనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రావాలంటూ పోస్ట్ పెట్టారు. దీంతో మృణాల్ తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

# ట్రైలర్‌లో కిష్కింధపురి



టాలీవుడ్‌లో హార్రర్ చిత్రాలకు ఎప్పుడూ మంచి క్రేజ్ ఉంటుంది. ఇప్పుడు ఇదే జోనర్‌లో మరో చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. హీరో బెల్లంకొండ శ్రీనివాస్, అందాల భామ అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం 'కిష్కింధపురి'. కౌశిక్ పెగళ్లపాటి తెరకెక్కించిన పూర్తి హార్రర్ ఎలిమెంట్స్ సినిమా ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు రెడీ అయింది. తాజాగా సినిమా టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఓ పాడుబడ్డ రేడియో స్టేషన్‌లో చోటు చేసుకునే భయానక సంఘటనలు సినిమాలో చూపెట్టబోతున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతుంది. సువర్ణమాయ రేడియో స్టేషన్‌లో ఉండే అతీత శక్తి ఏమిటనేది సినిమా కథలో కీలకం కావొచ్చు. ఇక ఇందులోని మిస్టరీ ప్రేక్షకులను థ్రిల్ చేసేలా చిత్రానికి చైతన్ భరద్వాజ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. మొత్తానికి న్యూ ఏజ్ హార్రర్ మిస్టరీ కథతో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ ప్రేక్షకులను థియేటర్లలో భయపెట్టడం ఖాయంగా కనిపిస్తుంది. సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 12న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు.

# మొదలైన వెంకీ సినిమా



'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్నాడు వెంకటేష్. ఇప్పుడాయన అదే జోష్‌తో త్రివిక్రమ్ దర్శకత్వంలో కొత్త సినిమా మొదలుపెట్టారు. శుక్రవారం షూటింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా కొబ్బరికాయ కొట్టారు. వెంకటేశ్ 77వ చిత్రంగా ఇది రానుంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని తెలిపిన వెంకటేశ్ ఈ మూవీ తనకెంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఇద్దరూ రెండు సినిమాలకు వర్క్ చేశారు. వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్, 'మల్లీశ్వరి'లకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేశారు. ఇప్పుడు ఆయన దర్శకత్వంలోనే వెంకీ నటిస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం బలంగా వినిపిస్తోంది. వచ్చే ఏడాది వేసవికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇక దీనితోపాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి–అనిల్ రావిపూడి కాంబోలో రానున్న చిత్రంలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం – 3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు. ఇండస్ట్రీలోని ఓ స్టార్ హీరోతోనూ నటించనున్నట్టు ఇటీవల తెలిపారు.

# స్వామీజీకి కిడ్నీ ఇస్తానన్న కుంద్రా



ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ప్రేమానంద్ మహారాజ్ స్వామీజీకి శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా కిడ్నీ దానం చేస్తానన్నారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజాగా ఈ దంపతులు మథురలోని ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆయనతో వీరి సంభాషణ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఆ వీడియోలో ప్రేమానంద్ మహారాజ్ మాట్లాడుతూ.. తాను కిడ్నీ సమస్యతో బాధపడుతున్నట్టు చెప్పారు. దీంతో రాజ్ కుంద్రా స్పందిస్తూ.. "గత రెండేళ్లుగా నేను మీ ప్రవచనాలు వింటూ మిమ్మల్ని అనుసరిస్తున్నాను. మీరు అనారోగ్యంతో బాధపడుతున్నారంటే నేను ఎలాంటి సందేహం లేకుండా ఒకమాట చెప్పగలను. మీకు ఒక కిడ్నీ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధమే. మీరు ఎంతోమందికి స్ఫూర్తి. నేను మీకు చేయగలిగిన సాయం ఇదొక్కటే" అని అన్నారు. ఈ మాటలకు స్వామీజీ సమాధానమిస్తూ.. "నీ మాటలు నాకెంతో ఆనందాన్నిచ్చాయి. మనకు పిలుపువచ్చే వరకు ఈ లోకాన్ని విడిచి వెళ్లలేం. నీ మాటలవల్ల నీ మంచి మనసు అర్థమైంది" అని అన్నారు. ఇటీవల శిల్పా శెట్టి దంపతులపై కేసు నమోదైన విషయం తెలిసిందే. పెట్టుబడి ఒప్పందానికి సంబంధించి రూ.60 కోట్లు మోసం చేశారని శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలపై దీపక్ కొఠారి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జుహు పోలీసులు కేసు నమోదు చేశారు.